ANDHRA JYOTI Vijayawada, Regd. No. H. 543 ఉదయం ★★ Telephone 1343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 6 :: సంచిక 212 విజయవాడ, ఫిబ్రవరి 4, 1966 శుక్రవారం 6 పేజీలు :: 10 పైసలు

మంచు పట్టణం

మిచిగాన్, ఫిబ్రవరి 3— ఇక్కడికి సమీపంలో ఒక పట్టణం వున్నది. ఆ పట్టణం పేరు "హెల్." అంటే నరకమన్న మాట. వారంరోజులక్రితం అక్కడ విపరీతంగా మంచుకురిసింది. తత్ఫలితంగా అక్కడి 'టెంపరేచర్'' ''జీరో'' కంటె పది డిగ్రీల తక్కువకు దిగిపోయింది. ''హెల్'' పట్టణం నిజంగా నరకమే అయింది.

వారం రోజుల పిదప కేరళలో ప్రశాంత పరిస్థితి పునరుద్ధరణ

అతివాద కమ్యూనిస్టులచే లాంఛనంగా పికెటింగ్ కొనసాగింపు

బస్సులు, రైళ్ల రాకపోకలు యథాపూర్వంగా జరుగుతున్నట్టు వార్తలు

త్రివేంద్రం, ఫిబ్రవరి 3— ఆహార సమస్యపై మూడు రోజులపాటు హింసాయుత ప్రదర్శనలు జరిగిన అనంతరం నేడు రాష్ట్రంలో ప్రశాంతత నెలకొన్నది

చెదురు మదురుగా రెండు మూడు చోట్ల రాళ్ళు రువ్వడం మినహా ఇతర సంఘటనలు ఏవీ జరుగలేదు.

రాష్ట్ర రువ్వడానికి వచ్చిన గుంపుపై ఒకచోట పోలీసులు బెత్తాలను ప్రయోగించి వారిని చెదరగొట్టారు.

రైళ్ళు బస్సుల రాకపోకలు నేటి నుంచి యథాపూర్వకంగా సాగుతున్నాయి.

వివిధ జిల్లాలలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద పికెటింగ్ జరపడానికి వచ్చిన 574 మంది అతివాద కమ్యూనిస్టులను పోలీసులు ఈ కార్యాలయాల స్థానాలనుంచి తొలగించారు. శ్రీ గోపాలన్ చేస్తున్న నిరాహారదీక్షపట్ల సానుభూతి సూచకంగా పీకే పికెటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించాడు. కన్నూర్ జిల్లాలో మరి పికెటింగ్ ఉధృతంగా సాగుతున్నట్టు వార్తలు చేరాయి. ఈ ఒక్క జిల్లాలోనే 234 మంది వలంటీర్లను పోలీసులు ఇతర ప్రాంతాలకు తొలగించారు.

"తిరుగుబాటు" కేరళ కాంగ్రెస్‌కు చెందిన 30మంది వలంటీర్లను కూడా పోలీసులు పికెటింగ్ స్థలాలనుంచి తొలగించారు.

ప్రభుత్వ సెక్రటేరియట్ ప్రధాన ముఖద్వారం వద్ద నేటి ఉదయం పికెటింగ్ చేయడానికి ప్రయత్నించిన 16 మంది అతివాద కమ్యూనిస్టు వలంటీర్లను పోలీసులు తొలగించారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ నిరాహారదీక్షకు ప్రజల సానుభూతిని తెలియజేయడానికి మొత్తం రాష్ట్రంలో లాంఛనంగా ప్రభుత్వ కార్యాలయాలవద్ద అతివాద కమ్యూనిస్టుపార్టీ పికెటింగ్ జరపవలసినదని విజ్ఞప్తిచేసినది.

ప్రజాస్వామ్య హక్కులకు భంగంకలుగజేసినందుకు, నాయకుల అరెస్టుకు నిరసనగా పికెటింగ్ జరిపారు.

ప్రశాంత పరిస్థితి

నేటి మధ్యాహ్నంవరకు రాష్ట్రంలో ఎక్కడా ఎట్టి దుర్ఘటనలు జరగలేదని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

రైళ్లు, బస్సులు యథాపూర్వకంగా నడుస్తున్నవి.

కాలికట్‌లో పోలీసులచే బెత్తాల ప్రయోగం

కాలికట్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ ముందు గుమిగూడిన విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు బెత్తాలను ప్రయోగించారు.

మిగతా 4 వ పేజీలో)

కృశ్చెవ్‌కు అస్వస్థత

మాస్కో, ఫిబ్రవరి 3— సోవియెట్ యూనియన్ మాజీ ప్రధాని శ్రీ నికిటా కృశ్చెవ్ మూత్రపిండాలలో రాళ్ళు వున్న వ్యాధి చికిత్సకై కొన్ని మాసాలుగా క్రెమ్లిన్ ఆసుపత్రిలో వున్నారని అభిజ్ఞ వర్గాలవారు నే డిక్కడ తెలియజేశారు.

శ్రీ కృశ్చెవ్ ఆరోగ్యపరిస్థితి ఇంకా కోలుకొనలేదని ఈ వర్గాలవారు పేర్కొన్నారు.

మాస్కోనగరానికి పశ్చిమంగా రుబ్లెవో వద్దగల క్రెమ్లిన్ ఆసుపత్రిలో శ్రీ కృశ్చెవ్ చికిత్స పొందుతున్నారు.

రేషన్ ఉత్తర్వు వర్తించే వస్తువులు

రాష్ట్ర ప్రభుత్వం వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 3 — బియ్యం (ధాన్యంతో సహా), దిగుమతి అయిన గోధుమలను కూడా రేషనింగు అమలు జరుగుతున్న ప్రాంతాలలో రేషన్ వస్తువులుగా పరిగణించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగులందరకు ఒకే వేతన విధానం

— శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 3—

మొత్తం దేశంలో కేంద్ర ప్రభుత్వోద్యోగులకు, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకుకూడా ఒకే విధమైన వేతన విధానాన్ని అమలుపరచాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు సూచించారు.

నేటి ఉదయం ఢిల్లీనుంచి తిరిగిరాగానే ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇది క్లిష్టసమస్య అవడానికి సందేహంలేదని, దీనిని జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నదని అన్నారు.

వేతనపు స్కేల్సును ఒకేవిధంగా నిర్ణయించి, పెద్ద నగరాలలో జీవన ప్రమాణం ఎక్కువకనుక కరువుభత్యంలో ఆ యా నగరాలనుబట్టి హెచ్చు తగ్గులు వుండవచ్చునని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రాల ప్రభుత్వోద్యోగుల వేతనాలు సవరించడానికి కేంద్రం విడిచిపెట్టవలసిన వాగ్దానం ఏదీచేయలేదని, రాష్ట్రాలు వెలిబుచ్చిన అభిప్రాయాలను పరిశీలించగలమని మాత్రం తెలిపారని ఆయన అన్నారు.

ధరల పెరుగుదల కారణంగా ప్రభుత్వోద్యోగులను ఎదుర్కొంటున్న చిక్కులు కేవలం కరువుభత్యాన్ని హెచ్చించిన మాత్రాన తీరబోవని తాను భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

మొత్తం సమాజంలో ప్రభుత్వోద్యోగుల సంఖ్య చాలా చిన్నదని, కరువుభత్యాన్ని సవరిస్తే ధరలు పెరగబోవన్న హామీలేదని ఆయన అన్నారు.

కొందరికి కరువు భత్యంసవరించినందున ధరలు పెరిగినట్టు లోగడ అనుభవంవల్ల విదితమవుతున్నదనీ, దీని ప్రభావంమాత్రం సమాజంపై కనిపించినదని అన్నాడు.

అందువల్ల ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాలు కనుగొనవలసి వుందని వాటిలో ఒకటి ధరల పెరుగుదలను అరికట్టడమని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వోద్యోగులు, వారి కుటుంబాలవారు అంతాకలిసి మొత్తం 20 లక్షలమంది వరకు వుంటారని, కాని రాష్ట్ర జనాభా నాలుగు కోట్లు అని శ్రీబ్రహ్మానందరెడ్డి అన్నారు.

ప్రభుత్వోద్యోగులు కాని అత్యధికసంఖ్యాకులమాట ఏమిటి? అని ఆయన అడిగారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం సవరణ సమస్య పరిశీలనలో వున్నదో లేదో చెప్పడానికి ఆయన ఇష్టపడలేదు.

రెండు నెలలక్రితం పేకమిషన్ తాత్కాలిక నివేదిక ప్రాతిపదికపై తాత్కాలిక సహాయం జరిగింది.

తుది నివేదికకోసం నిరీక్షిస్తున్నారు

జామ్‌సాహెబ్ మృతి

నవనగర్ రాజప్రముఖ్

జామ్‌నగర్, ఫిబ్రవరి 3—మాజీసౌరాష్ట్ర సంస్థానంలో నవనగర్ రాజప్రముఖ్ జామ్‌సాహెబ్ కడచిన తెల్లవారుఝామున నాలుగు గంటలకు మరణించారు. వీరి వయస్సు 70 సంవత్సరాలు.

నిన్న రాత్రి కేంద్ర మంత్రులు శ్రీ మనుభాయి షా, శ్రీ జైనుక్‌లాల్ హాథీలు జామ్‌సాహెబ్ నివాసభవనానికి వెళ్ళి ఆయన ఆరోగ్యాన్ని పరామర్శించారు.

జామ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలను నేడు జామ్‌సాహెబ్‌మృతికి సంతాప సూచకంగా మూసివేశారు. పాఠశాలలు, వ్యాపార సంస్థలను కూడా మూసివేశారు.

నంబూద్రిపాద్ నిరసనదీక్ష

త్రివేంద్రం, ఫిబ్రవరి 3— శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్, సుమారు 12 మంది అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలు నేటి మధ్యాహ్నం నుంచి త్రివేంద్రం సెంట్రల్ జైలులో నిరవధిక నిరశన దీక్ష ప్రారంభించారని అధికార వర్గాల వారు తెలియజేశారు.

ఈ డిటెన్యూలు యథావిధిగా ఉదయాన అహారం తీసుకున్నారు.

కేరళలో జరుగుతున్న ఆహారాందోళనను బలపరుస్తూ, గత జనవరి 23 వ తేదీనుంచి శ్రీ ఎ. కె. గోపాలన్ కొనసాగిస్తున్న నిరాహారదీక్షకు సానుభూతిగా ఈ డిటెన్యూలు కూడా నిరశనదీక్ష ప్రారంభించారు.

కన్ననూరు సెంట్రల్ జైలులో వున్న 44 మంది అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలలో 22 మంది నేడు నిరాహారదీక్ష సలిపినట్టు అధికారికంగా తెలియవచ్చింది.

హైదరాబాద్‌లో స్థిరపడడానికి దేశముఖ్ దంపతుల నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 3— డాక్టర్ పి. వి. దేశముఖ్, వారి సతీమణి శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ హైదరాబాద్‌లో స్థిరపడి నగరంలోను, తెలంగాణా జిల్లాలలోని సాంఘిక సేవాసంస్థల కార్యకలాపాలలో పాల్గొంటారని తెలుస్తున్నది.

ఈ విషయాన్ని శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ నేడు పత్రికా విలేకరులకు వెల్లడించారు.

ఈ విషయాన్ని శ్రీమతి దేశముఖ్ వెల్లడించగానే "హైదరాబాద్‌లో వెంటనే స్థిర నివాసం ఏర్పరుచుకోకూడదా?" అని ఒక ప్రతినిధి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు శ్రీ దేశముఖ్ సమాధానమిస్తూ, "నేను రిటైర్ అయే టంతవరకు నా యూనివర్సిటీ వ్యవహారాలను చూచుకొనాలి" అన్నారు.

ప్రస్తుతం ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా పనిచేస్తున్న డాక్టర్ దేశముఖ్ ఈ సంవత్సరాంతానికి పదవినుంచి రిటైర్ కానున్నారు.

కేరళకు ఆంధ్రనుంచి అదనంగా పదివేల టన్నుల బియ్యం సరఫరా

దీనితో ఫిబ్రవరి ఆఖరికి మొత్తం 75 వేల టన్నుల సప్లయి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 3—

ఆంధ్ర ప్రభుత్వం ఫిబ్రవరి మాసాంతానికి అదనంగా పదివేల టన్నుల బియ్యాన్ని కేరళకు పంపించడానికి అంగీకరించింది. దీంతో కేరళకు ఆంధ్రనుంచి ఎగుమతి అవుతున్న బియ్యం 75 వేల టన్నులకు చేరుతుంది.

కేరళకు బియ్యం సరఫరా చేసే విషయాన్ని గురించి ప్రధానితో చర్చలుజరిపి నేటి ఉదయం ఇక్కడకు వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 75 వేల టన్నుల ఎగుమతి పూర్తి అయ్యే వరకు రోజుకు వెయ్యి టన్నుల చొప్పున బియ్యం పంపడం జరుగుతుందని అన్నారు.

డిసెంబర్ జనవరి మధ్య 54 300టన్నుల బియ్యం కేరళకు ఎగుమతి చేయబడ్డాయని మిగిలిన మొత్తం కూడా వేగంగా బదుతున్నదని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం పంటలు విపరీతంగా దెబ్బతిన్నప్పటికి ఆంధ్రప్రదేశ్ కేరళకు బియ్యం సరఫరాచేయడంపట్ల ఢిల్లీవారు అభినందించారని శ్రీ రెడ్డి అన్నారు. బియ్యానికి బదులుగా గోధుమలు, జొన్నలు తీసుకోడానికి మనం ఇష్టపడుతున్నామని ఆయన అన్నారు.

ప్రపంచమంతటా బియ్యం కొరత ఏర్పడిందని, దేశంలోని ప్రజలందరూ ఒక్క బియ్యంమీదనే ఆశపెట్టుకొనక గోధుమలు, జొన్నలు ఏవిదొరికితే అవి వాడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇలాంటి పరిస్థితిలో విదేశమారకద్రవ్యం లభించిన బియ్యం దిగుమతికి పరిమితి ఏర్పడిందని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాలు తమవంతు బియ్యానికి బదులు గోధుమలు తీసుకుంటున్నాయనే విషయం కేరళ ప్రజలకు చెప్పాలని తాను అనుకుంటున్నానని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

బియ్యానికి మిగులురాష్ట్రమైన ఆంధ్రలో కూడ మూడోవంతు రేషన్ గోధుమలు ఉంటున్నాయని ఆయన అన్నారు. అంతేగాక కేరళ రాష్ట్రమంతటా చట్టబద్ధమైన రేషనింగ్ అమలులో ఉన్నదని అంటె ప్రతి వ్యక్తికి కనీస బియ్యం, గోధుమ రేషన్ గ్యారంటీ ఉన్నదని ఆయనఅన్నారు. ఆంధ్రలోగాని మరే రాష్ట్రంలోగాని ఇలాంటిపరిస్థితి లేదని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో నాలుగు రూపాయల బియ్యానికి గూడ నోచుకోని గ్రామాలున్నాయని, వారు జొన్నలు గోధుమలు తింటున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

దేశంలోని ఇతర రాష్ట్రాలవారికి కేరళ సోదరులకు సహాయం చేయవలసిన బాధ్యత వున్నదని అయితే ప్రస్తుతం ఏర్పడిన ఇబ్బందులను అధిగమించడానికి ఆ రాష్ట్ర ప్రజలు కూడ సహకరించాలని ఆయన అన్నారు

బియ్యం సరఫరాచేసినందుకు ఒడిలుగా తెండుస్నర లక్షల టన్నుల గోధుమలు ఆంధ్రకు లభించగలవని ముఖ్యమంత్రి అన్నారు.

భూమిశిస్తుకు వ్యతిరేకంగా హైకోర్టులో రిట్

హైదరాబాద్, ఫిబ్రవరి 3—ప్రారంభ అంచనాల ప్రకారం భూమిశిస్తు వసూలు చేయడంగాని, విధించడంగాని 265 సూత్రం ప్రకారం రాజ్యాంగ బద్ధంగారని తెచ్చిన రిట్ పిటీషన్‌ను న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్ స్వీకరించారు.

కృష్ణాజిల్లాకు చెందిన 300మంది రైతులని ఈ రిట్ పిటీషన్ దాఖలు చేశారు. రాజ్యాంగాన్ని ప్రమాణపెట్టడానికి పూర్వం భూమిశిస్తు చట్టబద్ధంగా వసూలు చేయబడలేదని, అదపరిపాలనా బాధ్యత క్రింద వుండేదని పిటీషనర్ల తరపున వాదించబడింది. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుంచి శాసనసభ చేసిన చట్టం ప్రకారం తప్ప పన్ను విధించడానికి వీలు లేదని వారి వాదన. అందువల్ల ఇప్పటివరకు శాసనసభ అలాంటి చట్టాన్ని ఆమోదించలేదు కాబట్టి ఈ పన్ను వసూలు రాజ్యాంగ విరుద్ధమని వారు అన్నారు.

వాది తరపున శ్రీ పి ఏ. చౌదరి హాజరయ్యారు.

సరిహద్దులో చైనా కవ్వింపు చర్యలు

— ఢిల్లీ తీవ్ర హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 —

ఇండియా, చైనా సరిహద్దులోని పశ్చిమ, మధ్య, తూర్పు రంగాలలో చైనా కవ్వింపు, దురాక్రమణ చర్యలకు స్వస్తి చెప్పవలసిందిగా ఇండియా నేడు చైనాను తీవ్రంగా హెచ్చరించింది,

ఇక్కడ చైనా రాయబారికి నిన్న అందజేసిన అధిక్షేపణ పత్రంలో డిసెంబర్ 11, జనవరి 15వ తేదీలమధ్య పశ్చిమ రంగంలో పదిసార్లు చైనా సైనికులు సరిహద్దును ఉల్లంఘించిన సంఘటనలను భారత ప్రభుత్వం వివరించి ఇటువంటి దురాక్రమణ చర్యలను చైనా విరమించాలని స్పష్టం చేసింది.

పదే పదే ఉల్లంఘనలు జరపడం వల్ల ఉద్రిక్తతలు తగ్గకపోవడం, ఉభయదేశాల మధ్య సంబంధాలు దిగజారడం మినహా వేరు ప్రయోజనం వుండబోదని ఇండియా స్పష్టం చేసింది.

నిస్సైన్య మండలంలో చైనా సైనికుల సంచలనం

కొలంబో రాజ్యాల సూచనమేరకు ఏర్పాటైన 20 కిలోమీటర్ల వెడల్పుగల నిస్సైన్య మండలంలో చైనాసేనల సంచలనం పెరిగినదని భారత గస్తీ కేంద్రాలైన దౌలత్ బేగ్ ఓల్డీకి, రహదారుల కూడలికి ఎదురుగా చైనా రెండు బలీయమైన సైనిక కేంద్రాలను నిర్మిస్తున్నదని భారత ప్రభుత్వం ఈ అధిక్షేపణ పత్రంలో పేర్కొన్నది.

తెలుగును అధికార భాషగా ప్రకటించే బిల్లు

శాసనసభ బడ్జెట్టు సమావేశంలో ప్రతిపాదించవచ్చునని ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 3—

తెలుగును ఆంధ్రప్రదేశ్ అధికార భాషగా ప్రకటించడానికి ఉద్దేశించిన బిల్లు శాసనసభ బడ్జెట్టు సమావేశంలో ప్రతిపాదించే అవకాశమున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు పత్రికలవారికి సూచించారు

వ్యవధి వుంటే బడ్జెట్టు సమావేశంలోనే ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరుగుతుందని లేకపోతే జూన్ సమావేశంలో ప్రతిపాదించగలమని ఆయన అన్నారు.

బడ్జెట్టు సమావేశంలో సమగ్రమార్కెటింగు బిల్లు, షాపులు, ఎస్టాబ్లిషుమెంట్స్ బిల్లు, సహకార సంఘాల చట్టం సవరణబిల్లు చర్చకు రావలసి వుంది.

యూనివర్సిటీల చట్టం సవరణ బిల్లులకు గవర్నరు అనుమతి లభించిందని లభించగా లభించినదని ఆశభావిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

పరోక్ష ప్రత్యక్ష ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ కాంగ్రెసు సంస్థ ఎన్నికలు జరపవలసినందున ప్రదేశ్ కాంగ్రెస్ ఎక్జిక్యూటివ్ కమిటీని ఎన్నుకోవలసిన అవసరంలేదన్నారు.

ఒక క్యాబినెట్ మంత్రిపైన, ఆయన బంధువులపైన కొన్ని ఆరోపణలతో కొన్ని జిల్లాలకు చెందిన 12 మంది శాసనసభ్యులు తన కొక మెమోరాండం సమర్పించారన్న వార్తను ముఖ్యమంత్రి త్రోసిపుచ్చారు.

గోహతి, ఫిబ్రవరి 3— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అస్సాంలో రెండురోజులు పర్యటిస్తారు. ఆమె ఫిబ్రవరి 4 యిదవ తేదీన టెర్రిహార్ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ మధ్యాహ్నం 1-15 గంటలకు జరిగే బహిరంగసభలో పాల్గొన్న పిదప ఆమె గ్రామర్ వెళతారు.

సిగరెట్ కాల్చే మీకు మా ధన్యవాదాలు

నాణ్యత గలదీ, స్వదేశీ వస్తువునే అభిమానుతోనూ మీరు మా సిగరెట్ కాల్చడం ప్రారంభించారు. ఎంత బత్తిడి పెరిగినా ఎందరు నిరుత్సాహపరచినా, గుప్పెంలోనూ, పిరి నిశ్చయంతోనూ మా సిగరెట్టునే నిలా వాడుతూ వచ్చారు కృత్రిమ ప్రచారానికి మీరు వశులు కాలేదు మన చేతులోనే తయారయి, విదేశాలవని ఆపోహ కలిగించే సిగరెట్లు ఒరీదు హెచ్చు అయినంత మాత్రాన శ్రేష్ఠమైనవి కావుఅన్నట్లేదని మీరు గ్రహించారు అంతే కాదు మన చేతులోనే నాణ్యమైన సిగరెట్లు ఉత్పత్తి చేయడానికి గల సౌకర్యసంపత్తి— మనుషులు, ధనం వస్తు సామగ్రులు మనకు వున్నవని తెలుసుకోగలిగారు. ఈ స్వదేశీ సిగరెట్ల మూలంగా, మనకు ఎంతో ముఖ్యమైన విదేశ మారకం పొదుపు అవుతుందని కూడా మీరు గ్రహించారు.

ఆదర్శప్రాయులైన మీ మీదా, నానాటికి మిమ్ము అనుసరించేవారి మీదా రైతువాడ్డలో వున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడుతుంది.

మీరు మరింత బాగా సేవ చేసి, స్వదేశీ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేటందుకు మేము బద్ధకంకణులమై వున్నాము.

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి. బొంబాయి-56.

భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 64 TEL. Greetings Advtg.

1966 ఫిబ్రవరి 4 శుక్రవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
మాఘ శుద్ధ చతుర్దశి
చతుర్దశి : రా॥ 1-20 పూర్వాషాఢ : మ॥ 2-32
వర్జ్యం : రా॥ 9-32 నుంచి 10-56 వరకు

● ● ●

1966 ఫిబ్రవరి 5 శనివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
మాఘ పూర్ణిమ
పూర్ణిమ : రా॥ 9-23 పుష్యమి : మ॥ 11-31
వర్జ్యం : రా॥ 10-33 నుంచి 12-02 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

కరవు భత్యం సమస్య

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు కరవుభత్యం హెచ్చించవలసిన ఆవశ్యకత ఒక పెద్ద సమస్యగా పరిణమించింది. జీవితావసర వస్తువుల ధరలు నానాటికి పెరిగిపోతుండటంతో ఈ సమస్యను మరి వాయిదా వేయడం కష్టం కాగల పరిస్థితు లేర్పడుతున్నాయి.

అవసర వస్తువుల ధరల సూచికలో సగటున పది పాయింట్లు పెరిగినప్పుడెల్లా కరవు భత్యాన్ని ఆ మేరకు పెంచడంద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను ఎదుర్కొనడానికి సంకల్పించింది. అయితే, ఈ పద్ధతికి మొన్న ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రితో సమావేశమైన కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభ్యంతరం తెలిపారు. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరవు భత్యం హెచ్చించడం కేంద్రానికి సంబంధించిన విషయమే అయినప్పటికి దాని ప్రభావం రాష్ట్రాలపైకూడా పడుతున్నది. కేంద్రానికి చెందిన దాదాపు కోటి మంది ఉద్యోగుల జీతాలను పెంచినప్పుడెల్లా దేశంలో దానికి తగినట్టుగానే ధరలుకూడా పెరిగిపోతున్నాయి. దీనివల్ల జీతాలు పెరగని మిగతా వర్గాల ప్రజలకు దుర్భర మవుతున్నది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరొక వాదాన్ని కూడా లేవదీశారు. కేంద్రం తన ఉద్యోగుల జీతాలను పెంచడంవల్ల రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తమ జీతాలనుకూడా ఆ స్థాయికి పెంచాలని, కనీసం ఆ దామాషాలో పెంచాలని ఒత్తిడి చేస్తున్నారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ నే తీసుకుంటే, రాష్ట్రం ఉద్యోగుల జీతాలు కేంద్రం స్థాయిలో కాదుగదా, ఇరుగు పొరుగునగల మద్రాసు, మైసూరు రాష్ట్రాల జీతాలతోనైనా పోలికకు రావడంలేదు. వాటిమధ్య చాలా వ్యత్యాసం వుంటున్నది. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులలో తీవ్రమైన అసంతృప్తికి దారి తీస్తున్నది. ఈ వ్యత్యాసం తొలగింపును కోరుతూ వారు ఆందోళనలకు దిగుతున్నారు.

ఈ పరిస్థితిలో ఇప్పటి వ్యత్యాసాలను మరింత హెచ్చుచేసే విధంగా కేంద్రం తన ఉద్యోగుల భత్యాలను పెంచితే రాష్ట్రంలో ఇంకా అసంతృప్తి పెరుగుతుంది. అందుచేత కేంద్రం ఇటువంటి చర్యలను గైకొనబోయే ముందు రాష్ట్రాలతో సంప్రతించాలని, లేకపోతే రాష్ట్ర ప్రభుత్వాలు ఇరుకున పడిపోతాయని ముఖ్యమంత్రి వాదన.

కేంద్రం స్థాయికి కాకపోతే మానె, పొరుగు రాష్ట్రాల స్థాయికి సమానంగానైనా జీతాలు పెంచడానికి ఆరుకోట్లు కావలసి వస్తుందని, ఇందుకు తనకు స్తోమత లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెబుతున్నది. జీతాలను పెంచక తప్పని పరిస్థితి ఏర్పడే పక్షంలో ఆ అదనపు వ్యయం మీరకు కేంద్రం ధన సహాయం చేయాలని అడుగుతున్నది.

మొత్తంపై ఈ సమస్య విషవలయంవలె తయారైంది. జీతాలు హెచ్చిస్తుండెల్లా ధరలు పెరగడం, ధరల పెరుగుదలవల్ల జీతాలు హెచ్చించాలనే ఆందోళన బయలుదేరడం జరుగుతున్నది. అందుచేతనే ఈ విషవలయాన్ని ఎక్కడో ఒకచోట ఛేదించక తప్పదని, జీతాలతోపాటు ధరలుకూడా వెంటనే పెరుగుతుండడంవల్ల ఉద్యోగులకు ఎట్టి ప్రయోజనం లభించడం లేదని ఢిల్లీలో ముఖ్యమంత్రులు అభిప్రాయపడ్డారు. ఈ అభిప్రాయంతో కేంద్ర ఆర్థిక మంత్రి కూడా ఏకీభవించారు. ఈసారికి ఇదివరకే వాగ్దానం చేసినట్టు కరవు భత్యాన్ని హెచ్చించినప్పటికి, ఇకపై ఇట్టి అవసరం లేకుండానే ఉద్యోగులకు అధికధరలబాధ తగలకుండా ఏమిచేయ వలెనో ఆలోచించడానికి కేంద్రం నిర్ణయించింది. ఈ సందర్భంలో వినియోగదారుల సహకార సంస్థలను విరివిగా స్థాపించడం ప్రయోజనకరం కావచ్చునని ముఖ్యమంత్రులు చేసిన సూచన అవశ్యం పరిశీలించదగింది.

అయితే, ఇది కొంత కాలవ్యవధి కావలసిన సూచనమాత్రమే. ఈలోగా కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు కరవుభత్యం హెచ్చింపును ప్రకటించనున్నది. బహుశా మద్రాసు రాష్ట్రం కూడా ఇదే పని చేయవచ్చు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల కోర్కెలకు మరింతగా బలం చేకూరడమే జరుగుతుంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి రాష్ట్రప్రభుత్వం సంసిద్ధమై వుండక తప్పదు. ఇందుకు దోహదంగా కేంద్ర ప్రభుత్వంకూడా రాష్ట్రానికి ఇచ్చే గ్రాంటును హెచ్చించే విషయాన్ని సానుభూతితో పరిశీలించవలసి వుంటుంది.

విల్సన్ వితండవాదం

భారత స్వాతంత్ర్యోద్యమం తీవ్రంగా సాగుతున్న రోజులలో బ్రిటిష్ కామన్సులో ఆ సమస్య అనేకసార్లు ప్రస్తావనకు వచ్చేది. ప్రతిసారి లేబర్ పార్టీ నాయకులు ఇండియాను సమర్థించేవారు. దానికి స్వాతంత్ర్య ప్రదానం జరిగితీరాలని వాదించేవారు.

కాని, మొన్న కామన్సు సభలో ఇండో-బ్రిటిష్ సంబంధాలను గురించి చర్చ జరిగినప్పుడు ప్రతిపక్ష నాయకుడు హీత్ ప్రశ్నలకు ప్రధాని విల్సన్ చెప్పిన జవాబులను చూస్తే, వెనుకటి టోరీ పార్టీ పాత్రనే ఇప్పుడు లేబర్ పార్టీ నిర్వహిస్తున్నదన్న అభిప్రాయం కలుగుతుంది.

ఇండియా, పాకిస్తాన్‌లు తమ మధ్య వివాద పరిష్కారానికి బ్రిటన్ జోక్యాన్ని కాక, రష్యా మధ్యవర్తిత్వాన్ని ఎందుకు అంగీకరించినవన్న ప్రశ్నకు విల్సన్ సమాధానమిస్తూ ఇండో-పాక్ సంఘర్షణలో తాను ఒక పక్షాన్ని సమర్థించడం, రెండవ పక్షాన్ని వ్యతిరేకించడం జరగలేదని, అందువల్లనే రెండు పక్షాలు బ్రిటన్‌ను శత్రువుగా పరిగణిస్తున్నవని అన్నారు. ఇది విల్సన్ వాక్చాతుర్యానికి నిదర్శనం కావచ్చు కాని వాస్తవం మాత్రం కాదు.

గత ఆగస్టు 5 వ తేదీన కాశ్మీర్‌లోకి పాకిస్తాన్ దుండగీడులను పంపినప్పుడు, ఆ తరువాత ఛంబ్ రంగంలో పాక్ సేనలు పెద్ద పెట్టున టాంకులతో దాడిచేసినప్పుడు మౌనముద్ర ధరించి, ఆత్మరక్షణకోసం ఇండియా ఎదురుదాడిని ప్రారంభించినప్పుడు అదే దురాక్రమణ చేసిందని విల్సన్ అనడం ఒక పక్షాన్ని సమర్థించడం కాదా? మరొక పక్షంపై ఉద్దేశపూర్వకంగా నిందారోపణ చేయడం కాదా?

అది అలా వుండగా, నాలుగు డివిజన్లు మినహా మొత్తం భారతీయ సేన పాకిస్తాన్‌పై "దాడి"లో వినియోగించబడిందని తనకు వార్తలు చేరినందునే తాను అలాంటి ప్రకటన చేసినట్టు ఒక బ్రిటిష్ పార్లమెంటు సభ్యునికి తాను వ్రాసిన లేఖను సరిగా తా మ్కెంట్ చర్చల సమయంలోనే విడుదల చేయడం ఇండియాపట్ల ఆయన సుహృద్భావానికి నిదర్శనమా?

పాకిస్తాన్‌తో వివాదంలో తననే సమర్థించాలని బ్రిటన్‌ను ఇండియా ఎన్నడు కోరలేదు. అలా సమర్థించక పోయినంతమాత్రాన బ్రిటన్‌ను ఇండియా ఎన్నడు శత్రువుగా పరిగణించదు. వాస్తవాన్ని మరుగుపరచి, అభాండాలను, అభూత కల్పనలను ప్రచారంచేసి, దురాక్రమణదారుని సమర్థించినందువల్లనే బ్రిటన్‌పట్ల ఇండియాకు అసంతృప్తి కలిగింది.

గత ఆగస్టులో విల్సన్ చేసిన ప్రకటనవల్లనే ఇండో-బ్రిటిష్ సంబంధాలు దెబ్బతిన్నవని టోరీ నాయకుడు—పాకిస్తాన్‌పట్ల పక్షపాతానికే పేరెన్నికగన్న టోరీ పక్ష నాయకుడు—చేసిన ప్రకటన ఆయనకు కనువిప్పు కాకపోవడం శోచనీయం.

నిజానికి, కన్సర్వేటివ్ ప్రధానులు హెరాల్డ్ మాక్మిలన్, హ్యూమ్‌ల హయాంలో ఇండో-బ్రిటిష్ సంబంధాలు ఇప్పటికంటే ఎంతో మెరుగ్గా వుండేవి. అవి దెబ్బతినడానికి బాధ్యత నిస్సందేహంగా విల్సన్‌దే.

ఢిల్లీలో జనవరి 26 వ తేదీనాడు.....

ఎవడున్నా, లేకపోయినా, ఎన్ని అవాంతరాలు వచ్చినా దేశం తనదారిని తాను పోతూండక తప్పదన్న చేదు నిజం — మళ్ళీ ఒకసారి మొన్న రిపబ్లిక్ దినంనాడు ఋజువయింది.

గత సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవంనాడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వున్నారు. అదే ఆయన ప్రధానిగా పాల్గొన్న మొదటి రిపబ్లిక్ ఉత్సవం, అదే ఆఖరుదికూడానని ఈ జనవరి చెప్పింది. అంతకు క్రితం రిపబ్లిక్ దినంనాడు కొద్దిగా నలతగా కనిపించిన శ్రీ నెహ్రూ పాల్గొన్నారు ఆనాటి వేడుకలలో, అంతే, నాలుగు నెలలకు ఆయన కన్నుమూశారు.

ఈసారి రిపబ్లిక్ దినోత్సవాలలో శ్రీమతి ఇందిరాగాంధీ దేశ ప్రధానమంత్రిగా మొదటిసారిగా పాల్గొన్నారు. ఆమె పది కాలాలపాటు జీవించి దేశాన్ని ముందుకు నడిపించాలి అని ఆ నాడక్కడ చేరిన లక్షలాది జనులందరు మనసులో వేడుకున్నారు.

ఈసారి రిపబ్లిక్ ఉత్సవంలో విశేషాకర్షణ విమాన విన్యాసాలు. ఇంతకుముందెప్పుడూ లేనంతటి సంఖ్యలో - విమానాలు, రకరకాల విమానాలు, కాన్వాయిలు, హంటర్లు. మిస్టిరీలు - ఝుమ్మంటూ జట్లు జట్లుగా ఆకాశంలోకి ఎగిరి - రాష్ట్రపతివున్న వేదిక దగ్గరగా క్రిందుగా వచ్చి మళ్ళీ ఆకాశాన్ని అందుకుంటూ వెళ్ళిపోతే ప్రేక్షకులందరి ఎదలో 1965 సెప్టెంబర్ సంఘర్షణలలో విమానాలు మనదేశానికి ముఖ్యంగా ఢిల్లీకి రక్షణ కల్పించిన విషయం మెరిసింది. ఇది మనసైన్యం, ఇది మన విమానదళం, ఇవి మనలను సదా కాపాడుతుంటాయి, మనకేం భయం-అన్నభావం అందరికీ కలిగింది. ప్రాణాలను చిరునవ్వుతో అర్పించ సిద్ధమయిన ఈ వీరులకు జోహార్లు అర్పించారు.

ఎడొచ్చీ ఎప్పటివలెకాక ఈ సారి రిపబ్లిక్‌దినం ముందు రాత్రి వానజల్లు పడడంతో ఆకాశమంతా మబ్బుల ముసుగు వేసుకుంది. ఆ ఉదయం చలి కూడా ఎక్కువగావుంది. అపుడపుడూ సన్నటి తుంపర పడుతూనేవుంది, అయినా జనం ఏ మాత్రం చలించకుండా ఎప్పటివలెనే లక్షల సంఖ్యలో ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. మరి వారందరు, సమస్యల మబ్బులు, సంఘర్షణల చీకట్లు - ఎన్నివచ్చినా ఆత్మవిశ్వాసం అనే భాస్కరుని బంగారు కిరణాల వెలుతురే దారిగా ముందుకు నడిపే భారత రిపబ్లిక్ - పౌరులు కదా!

చూడడానికి వామనుడే అయినా సమయంవచ్చి శ్రీరాముడిని తలపుకు తెచ్చేరీతిలో పద్దెనిమిదినెలల



పాటు మనదేశ రక్షణకి సారథ్యం వహించిన శ్రీ లాల్‌బహదూర్ జీవితం నుంచి మరొక పుటల బయటపడింది. పువ్వులే వుండగలిగిన ఆ వ్యక్తిలోనే దాగిన గట్టిదనానికి ఇది మరొక ఉదాహరణ మాత్రమే.

ఒకసారి మనదేశానికి విదేశపు నాయకులొకరు వచ్చారు. వారి గౌరవార్థం రాష్ట్రపతి నివాసంలో ఘనమైన విందు ఏర్పాటయింది. నగరంలో ప్రధాన మంత్రి మొదలు పెద్దలందరు ఆ విందుకు వెళ్ళారు.

శ్రీ లాల్‌బహదూర్ అప్పుడు రైల్వే శాఖ మంత్రి. ఆయన మిత్రులొకరు-ఆ విందు జరుగుతున్న సమయానికి లాల్‌బహదూర్ ఇంటికి వెడితే అక్కడ లాల్‌బహదూర్ కిన్పించారట! ఆ మిత్రుడికి ఆశ్చర్యం కలిగింది. ఇదేమిటి, అవతల విందు జరుగుతోంది ... అందరూ వెళ్ళారు. ఈయన మంత్రిగదా మరి వెళ్ళలేదేం అనిపించి- "ఏం మీరు రాష్ట్రపతి నివాసంలో విందుకు వెళ్ళలేదా?" అని అడిగారట.

"నాకు అక్కడికి వెళ్ళడానికి కావలసిన లాంఛనపూర్వకమైన బట్టలులేవు. అందుచేత వెళ్ళలేదు" అని జవాబిచ్చారు లాల్‌బహదూర్; అంత నిరాడంబరపు వ్యక్తి ఆయన.

"మరి మీరా విందుకు డైరెక్టుగా వెళ్ళి వుంటే నెహ్రూ ఏమన్నా అనుకోరూ?" అని ఆ మిత్రుడు ప్రశ్నించారు.

"అనుకోనివ్వండి. ఆయనకు సర్దుబాటు నాలో ఎన్నో వున్నాయి, ఏంచేస్తాం!" అని తాపీగా జవాబిచ్చారట లాల్‌బహదూర్.

ఆయనలో అంత గుండెధైర్యం వుందని- మొన్న ఇండో-పాక్ ఘర్షణల సమయంవరకు ప్రపంచానికి తెలియకనే వుండాలి!

ఇపుడు ఢిల్లీలో అక్కడక్కడ "తాష్కెంట్ సందేశం" అన్న శీర్షికగల బోర్డులు కనబడుతున్నాయి.

"దురాక్రమణను బలమత్యంతో, సర్వశక్తితో ఎలా ఎదిరించి పోరాడామో-ఇప్పుడు అంత బలమత్యంతోను, శక్తితోను శాంతికోసం పోరాడాలి-" అని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తాష్కెంట్ నుంచి భారతజాతి కిచ్చిన అజరి సందేశం ఈ బోర్డుల మీద వ్రాయబడి వున్నది.

శ్రీ శాస్త్రి మరణించిన పదిహేను రోజుల లోపుగా-యుద్ధానికి సంబంధించిన జ్ఞాపకాలు, ఉద్యోగులు గల బోర్డులు తీసివేసి వాటి స్థానే ఈశాంతి సందేశంగల బోర్డులను ఏర్పాటు చేసిన డైరెక్టరేట్ ఆఫ్ అడ్వర్టయిజింగ్ అండ్ విజువల్‌పబ్లిసిటీ వారి చురుకుదనానికి అభినందనలు చెప్పితీరాలి.

ఆక్స్‌ఫర్డ్‌లో ఆంధ్ర చిత్రకారుడు

కొత్త సంవత్సరపు కానుకగా నాకు లండన్ నుంచి ఒక పిలుపు వచ్చింది, ఇటీవలనే.

అది పెండ్లిపిలుపుకాదు; నామకరణోత్సవమునకుకాదు; నూతన గృహప్రవేశమునకు గాదు. మన మిత్రుడు సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారుడు ఎస్. వి. రామారావు క్రొత్తగా చిత్రించిన కొన్ని ఆధునిక చిత్తరవుల ప్రదర్శన—ఎక్కడో కాదు కొన్ని పాత సంప్రదాయములను మరీ మరీ పట్టుదలతో పాటించే ఆక్స్‌ఫర్డ్‌లో. ఈ ప్రదర్శనను గురించిన ఆహ్వానము నాకు అందినది.

నిరాడంబరముగానూ, ఎంతో అందముగానూ అమరిన ఈ ఆహ్వాన పత్రమును చేతులో ఉంచుకొని అల్లాగే చూస్తూ ఉండిపోగా, నా మనస్సు ఒక ఎనిమిదేండ్లు వెనుకకు వెళ్ళింది.

మద్రాసులో ఆల్ ఇండియా రేడియోవారి "వాణి" పత్రికను నేను నిర్వహిస్తున్న రోజులవి. ఒకనాడు నావద్దకు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థి ఒక కుర్రవాడు వచ్చాడు. చురుకైనవాడు; కళ్ళలో ఏదో ఒక వింత ఆసక్తి ప్రజ్వరిల్లుతోంది. అతి వినయవంతుడు. అతడు నన్ను కలిసికొన్న మూడు నిమిషాలలో అతని యుదంతమంతా తెలుసుకోగలిగాను నేను. గుడివాడలో ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన అతను పెద్దవారి ప్రేరణవల్ల బి. కామ్ పరీక్షయ్యాడు; కాని, అతని ఆసక్తి అంతా చిత్రకళమీదనే. అంతటి పెద్ద పరీక్షలో కృతార్థుడైనా అతను మద్రాస్‌వచ్చి, అద్భుత చిత్రకళా విద్యాలయంలో అట్టడుగు తరగతిలో ప్రవేశించాడు. అప్పటికే స్వయంకృషివల్ల అతను చిత్రకళలో మంచి ప్రావీణ్యమును అలవరచుకొని ఉండటమువల్ల, తన తరగతిని మించిన నేర్పును ప్రకటించడము మూలాన అతని అధ్యాపకులు అతనిని మెచ్చుకునేవారు కొందరు. కొందరుమాత్రం విసుక్కునేవారు. ఇదంతా నాతో చెపుతూ తాను చిత్రించిన కొన్ని పటాలు నాకు చూపాడు అతను. అవి మనం సాధారణంగా అలవాటుపడిన పద్ధతులకు ఎంతో భిన్నంగా వుండడము మూలాన నా దృష్టిని చాలా ఆకర్షించాయి. కాని ఆ కళాశాలలో చదువు ఏడేళ్ళ చదువు - చాలా కష్టమైంది. ముఖ్యంగా ఆర్థికంగా అతను చాలా ఇబ్బంది పడలేకో. అందుచేత నేను అతనికి ఒక సలహా ఇచ్చాను: ఈ చిత్రకళ ద్వారా ఏకొందరికోగాని జీవనాధారం కలుగదు. నీవు పట్టభద్రుడవుకదా. నీవు అభ్యసించిన చదువుకు తగిన ఉద్యోగం నీకు లభించేటట్లు చూస్తాను నేను. నీవు ఆ ఉద్యోగంచేస్తూ, తీరిక సమయాలలో నీ చిత్రకళాభిరుచిని అభివృద్ధి పరచుకొంటూ మంచిమంచి బొమ్మలువేస్తూ ఉండవచ్చు" అని.

నా సలహా ఆ యువకునికి నచ్చలేదు. నేను మరీ రెట్టించి చెప్పగా అతనన్నాడు: "నేను పస్తు ఉండి బతగా నాకు అభిరుచిగల చిత్రకళనే అభ్యసిస్తాను"-అని.

అన్నమాట నిలబెట్టుకున్నాడు ఆ యువకుడు, ఎస్. వి. రామారావు. నిలబెట్టుకోవడమేకాదు. ఇంతవరకు మనవారు ఎవ్వరూ అందుకోలేని అంతస్థులను అందుకోకలిగాడు తనకు ప్రియమైన ఈవ్యాపకంలో. ఒకమెట్టు తర్వాత ఒకమెట్టు పైకి వెడుతూ ఈరోజున తన చిత్రకళా సందర్శనం ఆక్స్‌ఫర్డ్‌లో చిత్రకళావదర్శనలో ప్రాజ్ఞుల ఎదుట ఉంచగల ప్రతిభను సంతరించుకోకలిగాడు.

కామన్‌వెల్త్ స్కాలర్‌షిప్‌ను సంపాదించి, చిత్రకళలో క్రొత్త క్రొత్త రీతులను అభ్యసించడానికి లండన్‌కు వెళ్ళిన రామారావు అతి శీఘ్రకాలంలో తన అధ్యాపకుల, సహాధ్యాయుల మన్ననలను పొందగలిగాడు. అన్నిటికంటె గొప్ప విశేషము చిత్రకళా విషయాలలో పేట విషయములకు గా

లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ చిత్రకళా ప్రదర్శనంలో బహుమతి పొందిన శ్రీ ఎస్. వి. రామారావు కళావిమర్శకుడు శ్రీ షెల్డన్ విలియమ్స్ (మధ్య), బహుమతి దాత లార్డ్ క్రాఫ్ట్‌తో ముచ్చటిస్తున్న దృశ్యం

పేరుగాంచిన హెర్‌బర్ట్ రీడ్ ప్రశంసను పొందగలిగాడు. ఇది సాధారణ విషయము కాదు నావంటివాడు గొప్ప రోములవంటగా భావించే అసహన గౌరవము.

ఇల్లాగే, మరికొన్ని విజయ పరంపరలను అందుకొంటూ అచిరకాలంలో గొప్ప ప్రఖ్యాతినిగాంచిన రామారావును ఇటీవలనే అమెరికాలోని ఫ్లారిడా విశ్వవిద్యాలయంవారు చిత్రకళాధ్యాపకునిగా ఆహ్వానించారు. ఆసంస్థ ఈ విధంగా మన్ననచేసిన మొదటి భారతీయుడు మన రామారావు.

రామారావు చిత్రించిన చిత్తరువులు ఇప్పుడు దేశ దేశాల చిత్రకళా మందిరాలను అలంకరిస్తున్నవని తెలియడం మనకెంతో గర్వకారణం. ఒక బొమ్మ న్యూయార్క్‌లోని ఆధునిక చిత్రకళామందిరంలో వున్నది. ఒక బొమ్మ న్యూజిలాండ్‌లోని వెలింగ్‌టన్‌లోని నేషనల్ మ్యూజియం అండ్ ఆర్ట్స్‌లోవున్నది. ఈ బొమ్మను న్యూజిలాండ్ వారికోసం సంపాదించి పెట్టినవారు లండన్‌లోని టేట్ గ్యాలరీని నిర్వహిస్తూ వుండిన మిస్ మేరీ ఛామో అనేవారు. ప్రస్తుతము ఆక్స్‌ఫర్డ్‌లో జరుగుతున్న రామారావు చిత్రకళా ప్రదర్శనకు సంబంధించిన పుస్తకానికి ప్రవేశిక వ్రాసినది ఈమెయే.

ఆక్స్‌ఫర్డులోని ఈ చిత్రకళా మందిరము సాధారణమైనదికాదు. ఈ టేట్‌వేన్ గ్యాలరీలో ఇంతకు ముందు, పాశ్చాత్య చిత్రకళా రీతులలో ఎంతో యెంతో మార్పును తెచ్చిపెట్టిన హెన్రీ మూర్, కీక్ వాహన్, పాన్‌మోర్ వంటి హేమాహేమీలను ప్రదర్శనానికి వరివయం చేసినది ఈ చిత్రకళా మందిరమే. ఈరోట, ఈనాడు, ఒక భారతీయ యువకుడు, అందూ ఒక ఆంధ్రుడు, తన చిత్ర కళాప్రతిభను నలుగురికి చూపకలుగుతున్నాడు అనేది మనకెంతో సంతోషదాయకమైన విషయము. ఈ ప్రదర్శనను గురించిన వివరాలు మరికొన్ని అచిరకాలంలో మనకు తెలియవస్తాయి.

—అచంట జానకిరామ్

మేజర్ జనరల్ రిఖే

బీరూట్, ఫిబ్రవరి 3— ఐక్యరాజ్య సమితి అత్యవసర దళం సేనాని భారతీయుడు ఇందర్‌జిత్ రిఖే నిన్న స్వీకరించారు.

ఇప్పటివరకు ఆ పదవిలో వున్న మేజర్ జనరల్ సత్మెంట్ శనివారంనాడు గాజా నుంచి బీరూట్ చేరగలరని, అక్కడనుంచి స్వదేశం వెడతారని సమితి నిన్న ఒక ప్రకటన విడుదలచేసింది.

కాంగ్రెసును బలపరచవలసిన ఆవశ్యకత

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా అభిభాషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 — రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిన్న ఇక్కడ మాట్లాడుతూ అభివృద్ధికాముక దృక్పథం గలిగిన కాంగ్రెసు సంస్థ ఉన్నప్పటికీ ప్రజలు మత పార్టీలకు స్వచ్ఛంద సేవలు అందజేసే కారణాలను గురించి పరిశీలన జరపాలని అన్నారు.

ప్రగతి దృక్పథాన్ని జీర్ణించుకున్న కాంగ్రెసు సంస్థను బలపరచవలసిన అవసరాన్ని గురించి ఆయన నొక్కి వక్కాణించారు.

ఆరు రోజులపాటు ఇక్కడ జరిగిన కాంగ్రెసు సేవాదళ అత్యవసర శిక్షణ శిబిరపు చివరి కార్యక్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్ వలంటీర్లు గాంధీ, నెహ్రూల ఆదర్శాలను దేశప్రజలవద్దకు తీసుకువెళ్ళాలని అన్నారు. వీరి ఆదర్శాలే భవిష్యత్తులో ప్రజలను ప్రేరేపించగలవని శ్రీ సుఖాడియా అన్నారు.

మత సంస్థలనుంచి ప్రజలను ఆకర్షించడానికి ప్రయత్నాలు జరగాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ సేవాదళ కార్యక్రమం అదందుల విశ్వాస ఉత్సాహాలతో ప్రచారం కావాలని ఆయన అన్నారు.

ప్రమాదంలోని ఇతర అన్నిదేశాలతోనూ మనం శాంతియుతంగా వ్యవహరించాలనుకుంటున్నామని, అయితే, స్వాతంత్ర్య పరిరక్షణకు మన మెప్పుడూ ఆత్మత్యాగతను ప్రదర్శించాలని శ్రీ సుఖాడియా అన్నారు.

ఇలాంటి శిక్షణ శిబిరాలు తరచుగా కొనసాగుతూ ఉండాలని. కేవలం ఉపన్యాసాలిచ్చినంత మాత్రాన మనం ప్రజల మనస్సులను మార్చగలమని ఆయన అన్నారు. మనం క్షణికోద్రేకుల మవుతామనేది వాస్తవేనని, ఆ ఉద్రేకం కూడా త్వరలో సమసిపోతుందని ఆయన అన్నారు. అంటే మన మెల్లప్పుడూ నినాదాలను ఇస్తూండమని దీని అర్థంకాదని శ్రీ సుఖాడియా అన్నారు.

ఫిబ్రవరి ఒకటవ తేదీ ఉదయం శ్రీనగర్‌కు పది మైళ్ళ దూరంలోవున్న, వుయాన్ గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి 20 ఇళ్ళు దగ్ధమైనాయి.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశం

కార్యక్రమ వివరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—ఈ నెల 14వ తేదీన ప్రారంభం కానున్న పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో ముఖ్యంగా ఆర్థిక సంబంధమైన వ్యవహారాలు చర్చించబడతాయని తెలుస్తున్నది. అయితే తాష్కెంట్ ప్రకటన తరువాత జరిగిన కార్యక్రమం కూడా చర్చకు రావడానికి అవకాశం వుండవచ్చు.

రైల్వే బడ్జెట్ ఫిబ్రవరి 15 న ప్రవేశపెడతారు. మామూలు సాంవత్సరిక బడ్జెట్ ఎప్పటి మాదిరిగానే ఈ నెల చివరిరోజు ప్రవేశపెట్టడం జరుగుతుంది.

తాత్కాలికంగా నిర్ణయించిన కార్యక్రమాన్నిబట్టి పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి చేసిన ప్రసంగం లోకసభలో 16-22 తేదీలలో చర్చకు వస్తుంది. రాజ్యసభలో 21-23 మధ్య చర్చకువస్తుంది.

మామూలు బడ్జెట్‌పై లోకసభలో మార్చి నెల 8-14 తేదీలలో చర్చ జరుగుతుంది. రాజ్యసభలో 14-17 న చర్చింప బడుతుంది.

రైల్వే బడ్జెట్ లోకసభలో ఫిబ్రవరి 24 నుంచి మార్చి మూడు వరకు, రాజ్యసభలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి రెండు వరకు చర్చకు వస్తుంది.

ఆర్థిక బిల్లు ఏప్రిల్ 25 నుంచి మూడు రోజులపాటు లోకసభలో చర్చకు వస్తుంది.

గ్రాంట్స్ డిమాండ్‌కు సంబంధించి మార్చి 21 మొదలు నాలుగువారాలపాటు ఓటింగ్ తీసుకోబడుతుంది.

1966-67 కేంద్ర బడ్జెట్ మార్చి 4 న ఉభయసభలలో ప్రవేశపెట్టబడుతుంది. మార్చి 17, 18 తేదీలలో లోకసభలో ఇది చర్చకు వస్తుంది, రాజ్యసభలో మార్చి 9న దీనిమీద చర్చ జరుగుతుంది.

ఇండియాపై చైనా కొత్త ఆరోపణలు

సరిహద్దులో భారత సేనలు కవ్వింపుచర్యలను విస్తృతం చేసినదట

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 3-చైనా-సిక్కిం సరిహద్దులో 1965 చివరి ఆరు మాసాలలో భారతదేశం కవ్వింపు చర్యలు జరిపిందని, అక్రమంగా తమ భూభాగంలోకి చొచ్చుకొని వచ్చిందని ఆరోపిస్తూ ఇండియాకు చైనా నిన్న నిరసన తెలియజేసింది.

1962 లో చీనా-ఇండియన్ సరిహద్దు సంఘర్షణ జరిగిన తర్వాత ఇంత తీవ్రమైన సంఘటనలు ఎన్నడూ జరగలేదని ఆ నిరసన లేఖలో పేర్కొన్నాడు.

భారత సేనలు 31 సార్లు సరిహద్దును ఉల్లంఘించినవని, అయిదు సందర్భాలలో సంఘర్షణలు జరిగినవని, ఈ సందర్భంలో ఒక చైనా గస్తీ సైనికుడు మరణించాడని మరొకరు గాయపడినారని ఆ నిరసన పత్రం ఆరోపించారు.

అమెరికా సామ్రాజ్యవాదుల, ఆధునిక రివిజనిస్టుల సానుభూతిని సంపాదించి, ఆయుధాలను, డబ్బును పొందడానికి ఇండియా తన కవ్వింపుచర్యలను విస్తృతం చేసినదని ఆ నిరసనపత్రంతో ఆరోపించారు.

ఈ నిరసన పత్రాన్ని జనవరి 31 వతేదీన పీకింగ్‌లోని భారతదౌత్య కార్యాలయానికి చైనా ప్రభుత్వం అందచేసింది.

సుచాసింగ్ రోహటక్ జైలుకు తరలింపు

రోహటక్, ఫిబ్రవరి 3 — కైరాన్ హత్యకేసులో ప్రధాన అనుమానితుడు సుచాసింగ్‌నుఢిల్లీనుంచి నిన్నరాత్రిఇక్కడకు పటిష్టమయిన పోలీసు బందోబస్తుతో తీసుకొని వచ్చారు.

కైరాన్ హత్యకేసులో మరిముగ్గురు నిందితులయిన బలదేవ్‌సింగ్, సుఖ్‌లాల్, నహార్‌సింగ్ పోలీసులను ప్రస్తుతం రోహటక్‌లోని జిల్లా జైలులో వుంచారు. కైరాన్ హత్యకేసు పరిశోధనలో నియుక్తులైన పలువురు పోలీసువున్నతాధికారులు సుచాసింగ్‌ను ప్రశ్నించి కేసు విషయం కూపీ లాగేందుకు నే డిక్కడకు వచ్చారు.

పోలీసుల దౌర్జన్య చర్యకు ఢిల్లీ జర్నలిస్టుల సంఘం నిరసన

కైరాన్ కేసులో ప్రధాన అనుమానితుడయిన సుచాసింగ్‌ను ఇట్మాదూనుంచివిమానంలో ఢిల్లీ తీసుకుని వచ్చిన సందర్భంగా, పాలం విమానాశ్రయంలో సుచాసింగ్ వద్దకు పత్రికా విలేకరులు వెళ్ళకుండా విమానాశ్రయాధికారులు నిరోధించారు. పోలీసులకు, పత్రికా విలేకరులకు మధ్య వాగ్వివాదం చెలరేగిన సందర్భంలో ఒక పోలీసు అధికారి ఒక విలేకరిపై చేయిచేసుకున్నాడు. పత్రికా విలేకరులపై విమానాశ్రయాధికారి, పోలీసు అధికారులు ప్రదర్శించిన విపరీత ధోరణికి ఢిల్లీ జర్

వియత్నాంపై చర్చకు భద్రతాసంఘం సమ్మతి

సభ్యుల సంప్రతింపుల తర్వాత తేదీనిర్ణయం

న్యూయార్క్, ఫిబ్రవరి 3 —

అమెరికా అభ్యర్థనను పురస్కరించుకొని వియత్నాం యుద్ధాన్ని గురించి చర్చించడానికి భద్రతాసంఘం నిన్న నిర్ణయించింది.

వియత్నాం సమస్యను అజెండాలో చేర్చడానికి అనుకూలంగా తొమ్మిదిఓట్లు, వ్యతిరేకంగా రెండు ఓట్లురాగా నాలుగు దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

అయితే భద్రతాసంఘంలో నియత్నాం చర్చకు తేదీని నిర్ణయించకుండానే సమావేశం వాయిదా పడింది.

వియత్నాంపై చర్చ జరగాలన్న అమెరికా అభ్యర్థనను ఆమోదించిన తర్వాత సంప్రతింపులకు వీలుగా భద్రతాసంఘం వాయిదా పడింది.

భద్రతా సంఘం సభ్యుల మధ్య సంప్రతింపులు జరిగిన తర్వాత చర్చను ఎప్పుడు ప్రారంభించ వలసిందీ నిర్ణయిస్తారు.

భద్రతా సంఘంలోని 15 దేశాలలోను ఎనిమిది దేశాలు వియత్నాం సమస్యను అజెండాలో చేర్చడానికి ముందుగానే తమ సుముఖతను వ్యక్తం చేశాయి. అయితే దానిపై నిర్ణయం నైకొనడానికి తొమ్మిది దేశాలు అవసరంకాగా జోర్డాన్ ప్రతినిధి తమ ప్రభుత్వం నుంచి అదేశాలు వచ్చేవరకు ఓటింగ్‌ను వాయిదా వేయవలసిందిగా కోరింది.

అతడు నిమిషంలో తాను అమెరికా సూచనకు అనుకూలంగా ఓటు చేయగలనని ప్రకటించింది.

అమెరికాపై తిరిగి కోసిగిన్ నిశిత విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 3— ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులను ప్రారంభించడంతో ప్రపంచ శాంతి భద్రతలకు ముప్పుతెచ్చినదని సోవియెట్ ప్రధాని కోసిగిన్ నిన్న విమర్శించారు.

అష్టన్ ప్రధాని మహమ్మద్ హసీదు గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ విమాన దాడులను తిరిగి ప్రారంభించడంద్వారా అమెరికా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సవాలుచేస్తున్నదని ఆయన అన్నారు.

వియత్నాంలో శాంతి సాధనను గురించి అమెరికా మొన్నటివరకు చేసిన ప్రకటనలలో వాస్తవికత లేదని ప్రపంచానికి తేటతెల్లమైనదని ఆయన విమర్శించారు.

వియత్నాంలో శాంతి సాధనకు పోప్‌పాల్ సంసిద్ధత

వియత్నాంలో శాంతి సాధనకు ఏ పనిచేయడానికైనా, ఎక్కడకు వెళ్ళడానికైనా పోప్ పాల్ సిద్ధంగా వున్నారని వాటికన్‌సిటీ వర్గాలవారు నిన్నరాత్రి చెప్పారు.

సమీపకి మరొకసారి వెళ్ళడానికిగాని తనరాకకు వియత్నాం సమస్యలో సంబంధంగల రాజ్యాలన్నీ అభిలషించిన పక్షంలో అగ్నేయ ఆసియాకు వెళ్ళడానికిగాని ఆయనకు అభ్యంతరంలేదని ఆ వర్గాలవారు తెలియజేశారు.

అయితే ఆ ప్రతిపాదన వియత్నాంతో సంబంధంగల రాజ్యాలనుంచి ముందుగా రావాలిని, ఆయన తన పర్యటనకు ప్రచారానికి సమ్మతింపరని ఆ వర్గాలవారు తెలియజేశారు.

ఫ్రెంచి మంత్రివర్గం పరిశీలన

ఉత్తర వియత్నాంపై అమెరికా తిరిగి విమాన దాడులను ప్రారంభించడంపట్ల ఆసమ్మతిని మాత్రమే తెలియజేయగలమని ఫ్రెంచి ప్రభుత్వం నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఫ్రెంచి మంత్రివర్గం సమావేశం ముగిసిన తర్వాత వెలువడిన సంయుక్త ప్రకటనలో వియత్నాం శాంతి విదేశ జోక్యం లేకుండా జెనీవా ఒప్పందం అనుగుణంగా వ్యవహరించినప్పుడు మాత్రమే సాధ్యమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికాకు జపాన్ సమర్థన

టోక్యో, ఫిబ్రవరి 3.వియత్నాంలో శాంతి సాధనకు అమెరికా తీసుకుంటున్న చర్యలను తమ ప్రభుత్వం పూర్తిగా బలపరుస్తున్నదని జపాన్ ప్రధాని ఇసాకు సాటో నిన్న ఇక్కడ చెప్పారు.

జపాన్ పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ అమెరికా ప్రయత్నాలను తాము సిద్ధిగా బలపరుస్తున్నామని, సమితి శాంతిసంధానాలకు ఏర్పాట్లు చేసినపక్షంలో ఉత్తర వియత్నాంపై విమానదాడులను నిలిపివేయవలసిందిగా తాను ప్రెసిడెంట్ జాన్సన్‌ను కోరగలనని ఇసాకు సాటో చెప్పారు.

"జెనీవా మహాసభను ఏర్పాటుచేయాలి"

మైక్‌మాన్స్‌ఫీల్డ్ విజ్ఞప్తి

వాషింగ్టన్, ఫిబ్రవరి 3— వియత్నాం సమస్యను పరిశీలించడానికి 1954 జెనీవా మహాసభ ఒక్కటే అర్హురాలని ఉత్తర వియత్నాం ప్రకటించిన దృష్ట్యా ఆ సమావేశాన్ని వెంటనే ఏర్పాటుచేయాలని అమెరికా సెనెట్ సభ్యుడు మాన్స్‌ఫీల్డు నిన్న విజ్ఞప్తి చేశారు.

వియత్నాంపై ప్రభుత్వ విధానాన్ని తరచుగా వ్యతిరేకించే డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు మాన్స్‌ఫీల్డ్ సెనెట్‌లో ప్రసంగిస్తు జెనీవా మహాసభ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి అమెరికా కృషిచేయాలని కోరాడు.

విమానదాడులపై మెక్‌నమారా వివరణ

37 రోజుల విరామానికి ముందు ఉత్తర వియత్నాం స్థావరాలపై అమెరికా విమాన దాడులు జరిపింది. అదే స్థావరాలపై ఈసారికూడా తన దాడులను కొనసాగించగలదని అమెరికా రక్షణమంత్రి రాబర్ట్ మెక్‌నమారా నిన్న ఇక్కడ చెప్పారు.

ఉత్తర వియత్నాం నైనిక స్థావరాలపై మాత్రమే అమెరికా విమాన దాడులను కొనసాగిస్తుందని ఆయన తెలియజేశారు.

దక్షిణ వియత్నాంకు సరఫరాలకు వినియోగిస్తున్న రవాణా మార్గాలపై దాడి చేయడానికే 17వ అక్షాంశరేఖ అవతలివైపున దాడులను జరుపుతున్నట్లు ఆయన తెలియజేశారు.

లేబర్ పార్టీలో వామపక్షానికి ప్రధాని విల్సన్ హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 3— లేబర్‌పార్టీలో చీలికలకు యత్నించవలదని, అలా జరిగిన పక్షంలో జనరల్ ఎన్నికలు జరగడం తప్పదని వియత్నాంపై తన విధానాన్ని విమర్శిస్తున్న వామపక్షీయులను ప్రధాని విల్సన్ హెచ్చరించినట్లు పార్టీ వర్గాలవారు నిన్న రాత్రి ఇక్కడ వెల్లడించారు.

వియత్నాంలో అమెరికా విధానాలను సమర్థిస్తున్నందుకు తనను సవాలుచేస్తున్న వామపక్షంవారిని పార్టీలో సమైక్యాన్ని కాపాడవలసిన అవసరాలను గురించి హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

వచ్చే మార్చిలో బ్రిటన్‌లో జనరల్ ఎన్నికలు జరిగేఅవకాశం కలదని ప్రధాని విల్సన్ చెప్పినట్లు తెలుస్తున్నది.

చైనా విదేశాంగశాఖ ఖండన

ఉత్తర వియత్నాంపై అమెరికా తిరిగి విమానదాడులను ప్రారంభించడానికి చైనా విదేశాంగశాఖ నిన్న అధికారికంగా ఖండించింది.

హవానాలో ఖండత్రయ సంఘం విజ్ఞప్తి

వియత్నాంపై అమెరికా దూరక్రమణకు నిరసనగా ప్రపంచవ్యాప్తంగా అమెరికా కౌత్య కార్యాలయాలముందు నిరసన ప్రదర్శనలు జరపవలసిందిగా వియత్నాంను సమర్థించడానికి ఏర్పడిన ఖండత్రయ సంఘం నిన్న విజ్ఞప్తిచేసింది.

హవానా ప్రధాన కార్యాలయంగా ఏర్పడిన ఈ సంఘం వియత్నాంకు ఆయుధాలు, సత్బులతోసహా అన్నిరకాల సాధనసంపత్తిని అవసరమైతే వలంటీర్లను పంపాలని విజ్ఞప్తి చేసింది.

"వియత్నాం శాంతిసంఘాన్ని నెలకొల్పాలి"

ఆఫ్ఘనిస్థాన్ ప్రధాని సూచన

మాస్కో, ఫిబ్రవరి 3.వియత్నాం పోరాటంలో సంబంధంగల అన్ని దేశాలకు ఆమోదయోగ్యం కాగల వియత్నాం శాంతి సంఘాన్ని నెలకొల్పాలని ఆఫ్ఘనిస్థాన్ ప్రధాని మహమ్మద్ హసీమైవాసీఫ్ నిన్న ప్రతిపాదించారు.

తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ ఆయన పై ప్రకటన చేశారు. ఈ విందుకు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్, ప్రధాని కోసిగిన్‌లతో సహా సోవియెట్ అగ్రనాయకులు హాజరైనారు.

న్యూయార్క్‌లో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

న్యూయార్క్, ఫిబ్రవరి 3 — వియత్నాంలో అమెరికా విధానానికి నిరసనగా నిన్న రాత్రి ఇక్కడ "టైమ్ స్క్వేర్"లో దాదాపు వెయ్యిమంది ప్రదర్శనలు జరిపారు.

అమెరికా ఉత్తర వియత్నాంపై విమాన దాడులను తిరిగి ప్రారంభించినందుకు అమ్‌స్టర్ డామ్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ నివాస భవనం ముందు రెండువందలమంది యువకులు ప్రదర్శనలు జరిపారు.

కయిరో ఆందోళన

ఉత్తర వియత్నాంపై అమెరికా తిరిగి విమానదాడులను ప్రారంభించినందుకు అరబ్ రిపబ్లిక్ నిన్న తీవ్ర ఆందోళన తెలియజేసింది.

విమాన దాడులను వెంటనే నిలిపివేయాలని అరబ్ రిపబ్లిక్ అభిప్రాయపడుతున్నట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ తెలియజేసింది.

కరాచీ

ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులకు పాకిస్తాన్‌లోని విభిన్న రాజకీయ పక్షాలకు చెందినవారు నిరసన తెలియజేశారు.

ఉత్తరవియత్నాంపై అమెరికావిమానదాడులు

సైగాన్, ఫిబ్రవరి 3— దక్షిణ వియత్నాంలో గెరిల్లాలకు, సైనికులకు పోరాటం నిన్న తీవ్రంగా జరుగుతుండగా అమెరికా విమానాలు ఉత్తర వియత్నాం సరిహద్దులలోకి వెళ్ళి పెద్ద ఎత్తున దాడులు చేసినవి.

దక్షిణవియత్నాం సరిహద్దుకు 170 మైళ్ళదూరంలోవున్న బిన్హ్ పట్టణంవద్దగల గిడ్డంగులపై అమెరికా విమానాలు 750 పౌండ్ల బాంబులను వేశాయి.

వారంరోజులలో 695 మంది గెరిల్లాలవధ

గత వారంరోజులలోను దక్షిణవియత్నాం పోరాటంలో 695 మంది వియత్‌కాంగ్ గెరిల్లాలు మరణించారు.

అంతకుముందు వారంతో పోల్చితే అమెరికా నష్టాలుకూడా ఎక్కువగానే వున్నవి. గత వారంలో అమెరికా సైనికులు 57మంది మరణించారు.

అయిదు అమెరికన్ విమానాల కూల్చివేత

నిన్న జరిగిన దాడులలో అయిదు అమెరికన్ విమానాలను ఉత్తర వియత్నాం కూల్చివేసినట్లు హానోయ్ రేడియో తెలియచేసింది

హానోయికు 20 మైళ్ళ వాయవ్య దిశగా వున్న ప్రాంతంలో కూడా అమెరికన్ విమానాలు బాంబులుజారేశాయి.

చైనా సముద్రతీరం పొడవునాగల ప్రధాన రోడ్డు మార్గంపై వందమైళ్ళ పొడవునా అమెరికా, దక్షిణ వియత్నాం కొరియా సేనలు నిన్న దాడులు జరిపాయి.

చైనాతో తుది సిద్ధాంత పోరాటానికిరష్యాసన్నాహం

మాస్కో, ఫిబ్రవరి 3—

చైనా విధానాలు లోప భూయిష్టమైనవని విరూపిస్తూ రూపొందించిన పత్రాలను క్రెమ్లిన్ నాయకులు పరిశీలన నిమిత్తం పార్టీ శాఖలకు అందజేస్తున్నారు.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ 23 వ మహాసభలు మార్చి 29 వ తేదీన మాస్కోలో ప్రారంభమైనప్పుడు చైనా కమ్యూనిస్టుపార్టీ విధానాలలో లోపాలను మరింత బహిర్గతం చేయగలరని పార్టీవర్గాలవారు చెప్పారు.

చైనా విధానాలను విమర్శిస్తూ క్రెమ్లిన్ రూపొందించిన సుదీర్ఘమైన లేఖను గత రెండు వారాలుగా పార్టీలో అన్ని శాఖలకు అందజేశారు.

గత వారంలో పార్టీ ప్రథమ కార్యదర్శి బ్రెజ్నేవ్ నాయకత్వాన అయిదుగురు ప్రసీడియం సభ్యులు క్రెంలిన్ స్థాయీ సంఘ సమావేశాలలో కూడా పాల్గొన్నారు. ఈ సమావేశాలలో వీరు సినో-సోవియెట్ వివాదాన్ని గురించి ప్రముఖంగా వివరించినట్లు తెలుస్తున్నది.

వారిలో మూడు వారాల క్రితం ఉత్తర వియత్నాం సందర్శించినపార్టీకార్యదర్శి షెలిపిన్ కూడా వున్నారు.

పార్టీ కేంద్ర కమిటీ రూపొందించిన క్రెమ్లిన్ లేఖను పార్టీ క్రింది శాఖల సమావేశాలలో కూడా చదివి వినిపించారు.

మాస్కోపై పీకింగ్ అయిదు సంవత్సరాలుగా చేస్తున్న సిద్ధాంతదాడిని అధిగమించి, ఒకజాతిగా రష్యాకు నష్టం కలిగించే రీతిలో దాడులను ప్రారంభించినదని క్రెమ్లిన్ రూపొందించిన పత్రంలో విమర్శించారు.

మాస్కో నాయకులపై చైనా ఆరోపణలు

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 3 — సోవియెట్ నాయకులు అమెరికా సామ్రాజ్య వాదులకు బలపడ్తున్నారని, అమెరికా శాంతి సాధనల కుయత్నాలకు ప్రెసిడెంట్ జాన్సన్ అండపున వకల్తా పుచ్చుకొన్నారని చైనా నిన్న ఆరోపించింది.

ఈ ఆరోపణలలో "పీపుల్స్‌డెయిలీ"లో ఒకవ్యాసం వెలువడింది.

అమెరికా-సోవియెట్ సహకారం అనే రోడ్డు వెంబడి సోవియెట్ కొత్తనాయకత్వం కృశ్చెవ్‌కంటె పురోగమించినదని ఆపత్రిక విమర్శించింది.

అమెరికా సామ్రాజ్యవాదులవల్ల ప్రతికూల చర్యలకు సోవియెట్ నాయకులు పూర్తిమద్దతుకలదని ఆ వ్యాసంలో ఆరోపించారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో ఢిల్లీ వచ్చిన జానపద నృత్య కళాకారులకు ప్రధాని ఇందిరాగాంధి విందుచేశారు. ఆసందర్భంలో కళాకారులతోపాటు శ్రీమతి గాంధీకూడా నృత్యంలో పాల్గొన్న ఫటో చిత్రం

ఇండియా, పాకిస్తాన్ల సామరస్యాభివృద్ధి

—ప్రెసిడెంట్ జాన్సన్ ఆశాభావం

వాషింగ్టన్, ఫిబ్రవరి 3—

ప్రెసిడెంట్ జాన్సన్ అమెరికా కాంగ్రెసుకిచ్చిన విదేశ సహాయ సందేశంలో ఇండియా, పాకిస్తాన్ల అభివృద్ధికార్యక్రమాలకు ధనసహాయాన్ని కోరుతూ ఈ రెండు దేశాలమధ్య సామరస్యాభివృద్ధికిగల అవకాశాలపట్ల ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఈ సంవత్సరం జూన్‌నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో అయిదు దేశాలకు 665 మిలియన్ డాలర్ల విదేశ సహాయాన్ని అర్థించడం జరిగింది ఈ మొత్తంలో పదింట తొమ్మిది వంతులు ఇండియా పాకిస్తాన్లకు లభిస్తుంది. మిగిలిన సహాయం టర్కీ, కొరియా, వైమీరియాలకు లభిస్తుంది.

అగ్నేయాసియాలో పెద్ద దేశాల అభివృద్ధి ప్రాముఖ్యాన్ని అమెరికా ప్రభుత్వం గుర్తించిందని ప్రెసిడెంట్ జాన్సన్ అన్నారు.

గత సంవత్సరం ఇండియా, పాకిస్తాన్ల మధ్య చెలరేగిన దురదృష్టకర యుద్ధాన్ని ప్రస్తావించి ఈ యుద్ధం రెండు దేశాలకు అమెరికా చేయదలచిన కొత్త సహాయాన్ని స్థగితం చేయవలసిన పరిస్థితిని తెచ్చిపెట్టిందని ప్రెసిడెంట్ జాన్సన్ అన్నారు. అయితే ఆహార ధాన్యాల సరఫరాను మాత్రం ఆపలేదని ఆయన అన్నారు.

మనం చేస్తున్న సహాయం ఈ రెండు దేశాలమధ్య ఏర్పడిన అయిదవ పోటీలో నూరింతక పోరాటాన్ని మనమెంత మాత్రం అమోదించజాలమని జాన్సన్ అన్నారు అంతేగాక మళ్ళీ ఇలాంటి సంఘర్షణలు ఈ రెండు దేశాలమధ్య తిరిగి తలఎత్తబోవని మనకు గట్టి ఆధారం లభించేవరకు ఈ సహాయాన్ని పునరుద్ధరించబోమని ఆయన అన్నారు.

ప్రథమంలో ఐక్యరాజ్య సమితిలోనూ, తరువాత తాష్కెంట్‌లోనూ ఏర్పడిన రాజీ అభివృద్ధి అవకాశాలు, ఈ రెండు దేశాలు శాంతి మార్గాన్ని అవలంబించడానికి నిశ్చయించినట్లు తెలుస్తున్నదని ఆయనఅన్నారు.

ఈ దృష్టితోనే తాము ఈ దేశాల అభివృద్ధి సహాయానికి విజ్ఞప్తిచేస్తున్నట్లు ఆయన అన్నారు.

పాక్ అధికారుల నిర్బంధంలోని ముగ్గురు భారతీయుల పరారీ

కలకత్తా, ఫిబ్రవరి 3— పాకిస్తాన్ అధికారుల నిర్బంధంలో వుంచిన ముగ్గురు భారత జాతీయులు పశ్చిమ పాకిస్తాన్‌లోని లయల్‌పూర్ నిర్బంధితుల శిబిరంనుంచి తప్పించుకున్నట్లు నిన్న ఇక్కడకు అందిన అధికార వార్తలద్వారా తెలుస్తున్నది.

ఇటీవల ఇండో - పాక్ సంఘర్షణ కాలంలో నిర్బంధించిన ఇతర భారత జాతీయులతోపాటు ఈ ముగ్గురినికూడా పాక్ అధికారులు నిర్బంధించినట్లు తెలుస్తున్నది

పారిపోయినవారి వివరాలను తెలుపుతూ, వారిని తక్షణమే అరెస్ట్ చేయవలసిందిగా పశ్చిమ పాకిస్తాన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్లకు పాక్ అధికారులు వర్తమానం పంపినట్లు తెలుస్తున్నది.

విదేశాలనుంచి అమెరికాకు శాంతి దళం వలంటీర్లు

ప్రెసిడెంట్ జాన్సన్ ప్రతిపాదన

వాషింగ్టన్, ఫిబ్రవరి 3— ప్రెసిడెంట్ జాన్సన్ కాంగ్రెస్ కిచ్చిన ఒక ప్రత్యేక సందేశంలో విదేశాలు శాంతి దళాన్ని సృష్టించాలని ప్రతిపాదించారు. అందే అయిదువేలమంది వలంటీర్లు అమెరికా కాకువచ్చి వారి వారి భాషలను అమెరికా స్కూళ్ళలోను యూనివర్సిటీలలోనుబోధించే ఒక పథకాన్ని జాన్సన్ సూచించారు.

అంతర్జాతీయ విద్యాభివృద్ధికి దోహదం చేయడానికి, విదేశాలలో వ్యాధుల నిర్మూలన చేయడానికి కాంగ్రెసు ముందు చిన పథకంలో ఇదొక భాగంగా ఉంటుంది.

1966 సంవత్సరపు అంతర్జాతీయ విద్య, ఆరోగ్య చట్టాలను ఆమోదించవలసిందిగా కాంగ్రెసుకు నిన్న యిచ్చిన ప్రత్యేక సందేశంలో విదేశాలనుంచి అయిదువేలమంది వలంటీర్లు శాంతిదళ వినిమయ కార్యక్రమం క్రింద రావాలని శ్రీ జాన్సన్ అన్నారు.

ఇప్పుడు 46 దేశాలలో శాంతిదళాలలో పనిచేస్తున్న అమెరికా యువకుల మాదిరిగా అమెరికాకు వచ్చే వలంటీర్లు అమెరికాలో పనిచేసినంతకాలం వారికి శిక్షణ ఇప్పబడుతుందని ప్రెసిడెంట్ జాన్సన్ అన్నారు.

జామ్ సాహెబ్ కాలధర్మం

సౌరాష్ట్ర మాజీ రాజప్రముఖ్

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 3—నవానగర్ జామ్ సాహెబ్ నేటి ఉదయం జామ్‌నగర్‌లో మరణించినట్టు గుజరాత్ ప్రభుత్వానికి వార్త చేరింది.

మాజీ సౌరాష్ట్ర రాజప్రముఖ్ అయిన జామ్‌సాహెబ్ వయస్సు 70 సంవత్సరాలు.

పరగళ్ళ వానవల్ల 11 మంది మృతి

ధార్వార్ జిల్లాలో పెద్ద గ్రామాలకు దెబ్బ

హుబ్లి, ఫిబ్రవరి 3— ధార్వార్ జిల్లాలోని పెద్ద గ్రామాలకు కిందటి ఆదివారంనాడు వరగళ్ళవాన దెబ్బతగిలిందని, పదకొండుమంది మరణించారని అనధికారవర్గాల ద్వారా ఇక్కడికి చేరిన వార్తలు తెలియచేస్తున్నవి.

కొన్ని గ్రామాలలో రాతివంట పొలాలు దెబ్బతిన్నవని, కొన్ని పశువులు చనిపోయాయని తెలుస్తున్నది.

హాజీపీర్, తిత్వాల్ ప్రాంతాలు ఖాళీ చేయాలన్నవిర్ణయం

ప్రభుత్వం హక్కుపై సుప్రీం కోర్టులో సవాలు చేయడానికి జనసంఘం సంకల్పం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— పార్లమెంటు అనుమతిలేకుండా హాజీపీర్, కార్గిల్, తిత్వాల్ ప్రాంతాలనువిడిచిపెట్టడానికి ప్రభుత్వానికిగల హక్కును సుప్రీంకోర్టులో భారతీయజనసంఘ సవాల్‌చేయనున్నట్టు జనసంఘ పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ నిన్న ఇక్కడి ఒక బహిరంగ సభలో చెప్పారు.

తాష్కెంట్ ప్రకటనలోని ఈ భాగం స్వర్గీయ లాల్‌బహదూర్‌శాస్త్రి పార్లమెంటుకు ఇచ్చిన హామీకి విరుద్ధమని ఆయన అన్నారు.

హాజీపీర్, కార్గిల్, తిత్వాల్ ప్రాంతాలు వట్టరీత్యాను, న్యాయసమ్మతంగాను కూడా ఇండియాలో అంతర్భాగాలని, ఈ ప్రాంతాల నుంచి వైదొలగడానికి అంగీకరించడం కంటె ప్రధానమంత్రి పదవికిరాజీనామా ఇవ్వగలనని ప్రతిపక్షాల సభ్యులతో సమావేశంలో స్వర్గీయ శాస్త్రి చెప్పారని అన్నారు.

సాయుధ సేనలను ఉపసంహరించడమంటే అక్రమంగా వచ్చిన వారిని కూడా ఉపసంహరించడమని అర్థంకాదు. పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శి శ్రీ అజీజ్ అహమ్మద్ జనవరి 10వ తేదీన తాష్కెంట్‌లోనే ప్రకటించారని వాజ్‌పాయ్ చెబుతూ అక్రమంగా వలసవచ్చిన వారిని ఉపసంహరించడానికిగాని, భవిష్యత్తులో అక్రమ వలసలు నిరోధించడానికిగాని పాకిస్తాన్ ఎట్టి హామీ ఇవ్వలేదన్నారు.

అందువల్ల ఈ ప్రాంతాల నుంచి భారతీయ సేనలను ఉపసంహరించడం పొరపాటని ఆయన చెప్పారు.

స్వర్గీయ శాస్త్రి రష్యా ఒత్తిడికి లొంగిపోయి హాజీపీర్, కార్గిల్ ప్రాంతాలను ఖాళీ చేయడానికి అంగీకరించి పార్లమెంటుకు, దేశానికి తాను యిచ్చిన హామీకి విరుద్ధంగా వ్యవహరించారని తాను పూర్తి బాధ్యతతో చెప్పగలనని వాజ్‌పాయ్ అన్నారు.

అయితే తాష్కెంట్ ప్రకటన వెలువడిన అనంతరం కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని రక్షణ మంత్రి శ్రీ చవన్, విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌లు చేసిన ప్రకటనపట్ల ఆయన హర్షం తెలిపారు.

ఈ సభ సమాప్తమయ్యే సమయంలో "తాష్కెంట్ ప్రకటనను రద్దుచేయాలి" "హాజీపీర్, కార్గిల్, తిత్వాల్ ప్రాంతాలు ఖాళీ చేయరాదు" అని ప్రజలు నినాదాలు చేశారు.

పార్లమెంటుముందు 15వ తేదీన జనసంఘ్ సభ్యుల ప్రదర్శన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— తాష్కెంట్ ఒప్పందానికి నిరసనగా ఈ నెల 15వ తేదీన పార్లమెంటు భవనం బయట ప్రదర్శన నిర్వహించడానికి భారతీయ జనసంఘ్ నిర్ణయించింది.

నిన్న ఇక్కడ జనసంఘ్ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

ప్రదర్శకులు పార్లమెంటుముందు ప్రదర్శనలు జరపడానికి దరఖాస్తు పెడతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తాష్కెంట్ ప్రకటన

తూర్పు పాకిస్తాన్ పత్రికల హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— తాష్కెంట్ ప్రకటన శాంతి సాధనకు దోహదంచేసే ప్రముఖ చర్యగా తూర్పు పాకిస్తాన్ పత్రికలు అభివర్ణించాయి.

శాంతియుతంగా జీవించాలన్న ప్రజల వాంఛను తాష్కెంట్ ప్రకటన సంతృప్తి పరుస్తున్నదని "ఢాకా టైమ్స్" ఇటీవల పేర్కొన్నది. ఈ ఒప్పందాన్ని ఉభయ పక్షాలు చిత్తశుద్ధితో అమలుపరచగలవన్న ఆశాభావాన్ని అది వ్యక్తం చేసింది.

సేనల ఉపసంహరణ ఉభయదేశాల మధ్య చర్చలు జరగడం, కమ్యూనికేషన్ల పునరుద్ధరణ తక్షణచర్య అని "పాకిస్తాన్ అబ్జర్వర్" వ్రాసింది.

అయితే ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య శాంతియుతంగా పరిష్కారం కావలసిన సమస్యల జాబితాలో కాశ్మీర్ సమస్యకు అగ్రస్థానం ముందాని పెక్కు పత్రికలు సూచించాయి.

కాశ్మీర్ సమస్య ఎంత త్వరితంగా పరిష్కారమైతే ఈ ఉపఖండానికి అంత మంచిదని "ఢాకాటైమ్స్" వ్రాసింది.

కాశ్మీర్ సమస్యను యుద్ధం ద్వారానే పరిష్కరించ వచ్చునని భావించేవారి ఆలోచనలు దేశశ్రేయస్సుకు అనుగుణంగావలేవే చెప్పనవసరంలేదని "సంగ్ బాద్" పత్రిక పేర్కొంటూ యుద్ధంవల్ల ఈ ఉపఖండంలోని ప్రజలకు కష్టాలు, బాధలు అధికంకాగలవని తెలిపింది.

తాష్కెంట్ ప్రకటన దృష్ట్యా దేశంలో అత్యయిక పరిస్థితిని తొలగించాలన్న రాజకీయ పార్టీల విజ్ఞప్తికి కూడా ఢాకాలోని పత్రికలు ప్రాధాన్యమిచ్చాయి.

అణ్వాస్త్రవ్యాప్తి నిరోధంపై ఒప్పందం అవశ్యకత

జెనీవా మహాసభకు కోసిగిన్ సందేశం

ఇతర అగ్రరాజ్యాలు కూడా వాగ్దానంచేస్తే తాము ముందుగా మారణాయుధాలను వినియోగించబోమని హామీ

మాస్కో, ఫిబ్రవరి 3—

తాము ముందుగా అణ్వస్త్రాలను వినియోగించబోమని వాగ్దానం చేయడానికి రష్యా సిద్ధంగా వున్నదని ప్రధాని కోసిగిన్ ఒక ప్రకటనచేస్తూ అయితే అదే విధంగా ఇతర అణ్వస్త్రరాజ్యాలు కూడా హామీ నివ్వాలని పేర్కొన్నారు.

జెనీవా నిరాయుధీకరణ సభలో పాల్గొంటున్న ప్రతివిరి వర్గాలకు ఒక సందేశం పంపుతూ ఆయన పై విధంగా చెప్పారు.

అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధంపై ఒప్పందం కుదుర్చుకొననలసిన అవశ్యకత ఎంతైనా వుందని కోసిగిన్ ఆ సందేశంలో నొక్కి చెప్పారు.

అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందంలో కొన్ని అణ్వస్త్ర రహితదేశాలపై అణ్వాస్త్రాల వినియోగాన్ని నిషేధించే ఆర్టికల్‌ను చేర్చడానికి రష్యా సిద్ధంగా వున్నదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జెనీవాలో అలీనదేశాల చర్చలు

జెనీవా, ఫిబ్రవరి. 3—జెనీవా మహాసభ అజెండాలో చర్చనీయాంశాలపై అలీనదేశాలు నిన్న పరస్పరం అభిప్రాయాలను తెలియజేసుకొన్నట్టు విశ్వసనీయ వర్గాలవారు చెప్పారు.

17 రాజ్యాల నిరాయుధీకరణ మహాసభలో పాల్గొంటున్న ఎనిమిది అలీనదేశాలు-బెల్జియం, బర్మా, ఇథియోపియా, ఇండియా, మెక్సికో, నైజీరియా, స్వీడన్, అరబ్ రిపబ్లిక్-సమష్టిగా ఎట్టి నిర్ణయం తీసుకొనలేదని అవర్గాలవారు చెప్పారు.

అణ్వస్త్రవ్యాప్తి నిషేధంపై ఒప్పందానికి ఉద్దేశించిన సంప్రతింపులు విస్తృత సమావేశంలో జరగాలా లేక మొన్న ఇటలీ సూచించినట్టు ప్రత్యేక కమిటీలో జరగాలా అన్న విషయాన్ని గురించి చర్చించారు.

గత గురువారంనాడు 17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశం ప్రారంభమయినప్పటినుంచి అలీన దేశాలు కలుసుకొనడం ఇదే మొదటిసారి. వీరు ఇకనుంచి ప్రతివారం సమావేశమై మహాసభ పురోగతిని గురించి చర్చలు జరుపుతారు.

రాష్ట్రపతి "పద్మవిభూషణ్" బిరుదు ప్రదానంచేసిన బొందాలు అధ్యక్షుడు డాక్టర్ వలేరియన్ గ్రేషియస్ కార్డినల్

పశ్చిమబెంగాల్‌లో బియ్యం, ధాన్యం వ్యాపారంపై ఆంక్షలు

కలకత్తా, ఫిబ్రవరి 3— పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో రేషనింగ్ ప్రమేయంలేదని ప్రాంతాలలో బియ్యం, ధాన్యం వ్యాపారంపై భారత రక్షణ నిబంధనక్రింద కొన్ని ఆంక్షలను విధిస్తూ పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. ఈ ఉత్తర్వు ఈ నెల 15వ తేదీనుంచి అమలులోనికి వస్తుంది.

ఈ ఉత్తర్వు ప్రకారం ఏ వ్యాపారిగాని 10 కిలో గ్రాములకు మించి బియ్యంగాని, ధాన్యంగాని కొనుగోలు చేయడంగాని, అమ్మడంగాని చేయకూడదు అటువంటి రవాణా ఖర్చు క్వింటాలును మించి సరుకును నిల్వ చేయరాదు.

ఇండియాలో పెట్టుబడి పెట్టే అమెరికా కంపెనీలు

వాషింగ్టన్ హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— ఇండియాలో పెట్టుబడి పెట్టే అమెరికా కంపెనీలకు అమెరికా ప్రభుత్వం అదనపు హామీలు ఇవ్వడం పరిస్థితి ఇకముందు ఇండియాలో అమెరికా ప్రైవేట్ పెట్టుబడి పెరగడానికి అవకాశముంది.

ఈ అదనపు హామీలను ఇండియా అమెరికా ప్రభుత్వాలు ఆమోదించినట్టు నిన్న యిక్కడ జరిగిన పత్రాల మార్పిడిద్వారా తెలుస్తున్నది.

ఇండియా తరఫున ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ ఎస్. భూతలింగం, అమెరికా తరఫున రాయబారి చెస్టర్ బౌల్స్ ఈ పత్రాల మీద సంతకాలు చేశారు.

అమెరికా ప్రభుత్వ పెట్టుబడి హామీ క

తరచు కరువుభత్యం హెచ్చించేపద్ధతికిస్వస్తి

కేంద్ర ఆర్థికమంత్రితో ముఖ్యమంత్రులు జరిపిన సమావేశంలో ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—

లోగడ అనుసరించిన పద్ధతిమేరకు జీవనవ్యయం పెరుగుదల దృష్ట్యా కేంద్ర సిబ్బందికి కరువు భత్యాన్ని ఈసారి పెంచినా, ఇకముందు జీవనవ్యయం 10 పాయింట్లకు మించి పెరిగినప్పుడు కరువు భత్యం హెచ్చింపు ద్వారా కాక ఇతర విధానాల ద్వారా సిబ్బందికి వెసులు బాటును కల్పించాలని నేడిక్కడ కేంద్ర ఆర్థిక మంత్రికి, ముఖ్యమంత్రులకు మధ్య జరిగిన చర్చలలో ఏకాభిప్రాయం కుదిరింది.

నేడు కేంద్ర ఆర్థిక మంత్రితో రాష్ట్రాల ప్రతినిధులు జరిపిన 165 నిమిషాల చర్చల ఫలితంగా ఒక్క విషయం తేలింది. జీవన వ్యయసూచి 10 పాయింట్లు పెరిగిన ఫలితంగా కేంద్రం ఈ సారి తన సిబ్బంది కరువు భత్యాన్ని హెచ్చించినా, ఇకముందు ఇటువంటి పెరుగుదల సంభవించిన సందర్భాలలో తిరిగి కరువు భత్యాన్ని హెచ్చించడం జరుగదు. ఈ సారి ఇటువంటి పెరుగుదల సంభవించినప్పుడు కరువు భత్యం హెచ్చింపుద్వారా కాక ఇతర మార్గాల ద్వారా సిబ్బందికి వెసులుబాటు కలిగే చర్యలను కేంద్రం గైకొంటుంది. దీనివల్ల కరువు భత్యం హెచ్చింపు వల్ల ప్రభుత్వం చేసే వ్యయ భారాన్ని పన్నుల చెల్లింపు దారులపై మోపడం జరుగకుండా నివారించబడుతుంది.

రాష్ట్రప్రభుత్వాల సిబ్బంది కరువుభత్యానికి సంబంధించినంతవరకు వివిధరాష్ట్రాలు ఇంతవరకు అనుసరిస్తున్న విధానాలనే కొనసాగిస్తాయి. రాష్ట్రాలు తమ సిబ్బంది కరువు భత్యం సమస్యను పరిశీలించేటప్పుడు కడచిన 2, 3 సంవత్సరాలలో జీతాల పెరుగుదల, ఆర్థిక వనరులు, అనివార్యమైన అభివృద్ధి వ్యయం, అవసరాలు మొదలైనవాటిని దృష్టిలోపెట్టుకొని వ్యవహరిస్తాయి.

కేంద్రప్రభుత్వోద్యోగుల కరువుభత్యాన్ని హెచ్చించే ప్రతిపాదనపై నేడిక్కడ కేంద్ర ఆర్థికమంత్రితో జరిగిన సమావేశంలో కొంతమంది రాష్ట్రప్రతినిధులు అభ్యంతరాలు తెలిపినప్పటికి, రెండవ పేకమిషన్ నివేదిక క్రింద, కేంద్రప్రభుత్వం తానుచేసిన వాగ్దానాన్ని చెల్లించగలదని తెలియచ్చింది.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీన్ చౌధురీ మాట్లాడుతూ జీవనవ్యయసూచి 10పాయింట్లు పెరిగినప్పుడల్లా కరువుభత్యాన్ని హెచ్చించడం అన్నది ఇంతవరకు జరుగుతూ వచ్చిందని, ఈసారికూడా ఆర్థిక వనరుల పరిస్థితి క్లిష్టంగావున్నా కరువు భత్యాన్ని హెచ్చించడానికి కేంద్రం నిర్ణయించిందని వివరించాడు.

కొన్నిరాష్ట్రాల ప్రతినిధులు ఈ హెచ్చింపును తీవ్రంగా ప్రతిఘటించి, ఇటీవల సాధారణధరల స్థాయిలో కొద్దిపాటితగ్గుదలక న్పిస్తున్నదని, ఈ దశలో కరవుభత్యం హెచ్చింపు జరిగితే ధరల తగ్గుదల నిలిచిపోగలదని చెప్పారు.

కేవలం కరువుభత్యాన్ని పెంచినంత మాత్రాన సిబ్బందికి ఆర్థికంగా వెసులుబాటు ఏర్పడుతుందని, కరువుభత్యం పెరగగానే నిత్య జీవితావసర వస్తువుల ధరలు కూడా పెరిగి, కరువుభత్యం హెచ్చింపు నిష్ఫలం కావడం జరుగుతున్నదని, అనేకమంది ప్రతినిధులు అంగీకరించారు.

ఈ హెచ్చింపుల ఫలితంగా నంభవిస్తున్న ధరల పెరుగుదల సంఘంలోని స్థిరాదాయ వర్గాలపై దెబ్బ తీస్తున్నదని, అందువల్ల కరువుభత్యం హెచ్చింపు ద్వారాకాక ఇతర విధానాలద్వారా సిబ్బందికి వెసులుబాటు కల్పించే మార్గాలను అన్వేషించడం జరగాలని సమావేశం అభిప్రాయపడింది.

బ్రహ్మానందరెడ్డి సూచన

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ కేంద్రం జాతీయ వేతన విధానాన్ని రూపొందించే దృష్టిలో యోచించడం అవసరమని, జీవనవ్యయం పెరుగుదలవల్ల ఉత్పన్నమవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడానికి కృషి జరగాలని అన్నాడు.

అప్పుడప్పుడు కరువు భత్యాన్ని హెచ్చించినంతమాత్రాన సిబ్బంది సమస్యలు పరిష్కారం కావని, ఈ హెచ్చింపుతోపాటు ధరలు మరింత పెరిగి హెచ్చింపు నిష్ఫలమైపోవడం జరుగుతున్నదని ఆయన అన్నాడు.

నాల్గవ ఫైనాన్స్ కమిషన్ చేసిన కొన్ని సిఫార్సుల ఫలితంగా ఆంధ్ర, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రవంటి రాష్ట్రాలు సిబ్బందికి వేతనాలను కాని, కరువుభత్యాన్నికాని పెంచే విషయంలో ప్రత్యేకమైన అసౌకర్యానికి గురౌతున్నవని ఆయన అన్నాడు.

దేశరక్షణ అభివృద్ధి అవసరాల దృష్ట్యా దేశఆర్థిక వ్యవస్థ తీవ్రమైన ఒత్తిడులకు లోనుకావలసి వస్తున్నదని, దీని ఫలితంగా ప్రజలపై పడుతున్న భారంలో కేంద్ర, రాష్ట్రాల ఉద్యోగులుకూడా పాలుపంచుకొనాలని కొందరు ప్రతినిధులు వాదించారు.

వివాహం

హైదరాబాద్, ఫిబ్రవరి 3 — "ఆంధ్రజనత" దినపత్రిక సంపాదకులు శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు గారి కుమార్తె చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి మంగళాంబకు, వరంగల్ వాస్తవ్యులు శ్రీ ముదిగొండ మల్లికార్జున ఆరాధ్యగారి కుమారుడు శ్రీ వీరభద్రంకు నేటి రాత్రి ఇక్కడ వైభవంగా వివాహం జరిగింది.

హకీంపేట రాళ్ళ కార్మికుల ప్రదర్శనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3— హకీంపేటకు చెందిన సుమారు 200 మంది క్వారీ కార్మికులు తమకు జరిగిన అన్యాయాన్ని నరిదిద్దవలసిందిగా కోరుతూ సెక్రటేరియట్ వద్దకు ఊరేగింపుగా వచ్చారు.

హకీంపేట సమీపంలోని 70 యకరాల స్థలంలో రాళ్ళనుకొట్టే హక్కును ఈ కార్మికుల సంఘం వేలంలో పాడుకున్నదని, పాట షరతుల ప్రకారం చెల్లించవలసిన సొమ్మును సంఘం చెల్లించివేసినదని, చెప్పబడుతున్నది.

అయితే ఈ భూమిని పాటదరిమిలా యజమానులు మరొకరికి విక్రయించినట్లు, వేలంపాటలో చెల్లించిన సొమ్మును తిరిగి తీసుకొని రాళ్ల కొట్టే హక్కును వదలుకోమని వీరిని కోరినట్లు తెలుస్తున్నది.

తరతరాలుగా తాము ఈ రాళ్ళను కొట్టి జీవిస్తున్నామని, బంజారాహిల్సు ప్రాంతంలోని స్థలంలో 30 ఏళ్ళుగా రాళ్ళుకొట్టే వృత్తితో తాము పొట్టపోసుకుంటున్నామని, "రెడ్‌టేపిజమ్" ఫలితంగా తమ జీవనాధారానికి భంగంకలిగినదని వీరు జిల్లా కలెక్టరుకు సమర్పించిన ఒక మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ బ్రాంచి

శ్రీ ఖుద్దుస్‌చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 2— మధ్యతరగతి ప్రజలకు, వ్యాపారస్తులకు "చిట్‌ఫండ్" ఎక్కువ ప్రయోజనకారిగా ఉండగలదని, సభ్యులుగా చేరి సంస్థను పటిష్ఠం చేయవలసినదిగా, నేటిమధ్యాహ్నం ఇక్కడ సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ బ్రాంచి కార్యాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దుస్ విజ్ఞప్తి చేశారు.

డివిజనల్ మేనేజర్ శ్రీ కె. పి. అచ్యుతనాయర్ అహూతులకు స్వాగతంచెప్పి ముఖ్యఅతిథికి పుష్పమాల వేసి సత్కరించారు.

అనంతరం స్వాగతవచనం సమర్పిస్తూ సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ దేశం నలుమూలల 22 కార్యాలయాలను స్థాపించి 25 లక్షల రూపాయలతో చిట్‌ఫండ్ వ్యాపారం సాగిస్తోందన్నారు.

ఈ సంస్థలో 600 మంది పనివారు, 2,500 మంది ఏజంట్స్ పనిచేస్తున్నారని ఈ సంవత్సరం 20 కోట్ల రూపాయల వ్యాపారం సాగించిందన్నారు.

500 రూపాలనుంచి 50 వేల రూపాయల వరకు చిట్‌ఫండ్ స్కీములు కలవని, ప్రస్తుతం 50 వేల సభ్యులు స్కీములలో పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు.

అతిథులకు చల్లనిపానీయాన్నిచ్చి సత్కరించారు.

శ్రీ కృష్ణన్ వందన సమర్పణచేశారు.

152 బస్తాల ఎరువుల అక్రమ రవాణా

విజయవాడలో లారీ పట్టివేత: ఇద్దరు వ్యక్తుల అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 2— మద్రాసు నుంచి అక్రమంగా ఎరువులను తీసుకొని వస్తున్న ఒక లారీని నేడు నగరంలో సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. పూర్ణచంద్రరావు పట్టుకొని ఈ లారీ డ్రైవరును, కండక్టరును అరెస్టు చేశారు.

కేరళలో పెక్కుచోట్ల విద్యార్థులపై లాఠీఛార్జి

వర్కాల రైల్వే స్టేషన్ లూటీ: ప్రభుత్వ జీపు దగ్ధం: ఆర్. టి. సి. బస్సులకు తీవ్ర నష్టం

త్రివేంద్రం, ఫిబ్రవరి 2—

కేరళలో విద్యార్థుల ఆందోళన నేడు మూడవరోజు కూడా కొనసాగింది. పెక్కుచోట్లవిద్యార్థులు తరగతులకు గైరుహాజరై, ప్రదర్శనలు జరిపారు.

ఇక్కడకు 20 మైళ్ళదూరంలో వున్న వర్కాలా రైలు స్టేషన్‌ను నేటి ఉదయం విద్యార్థి ప్రదర్శకులు లూటీ చేశారు. అలెప్పిలో విద్యార్థులగుంపు సేల్స్‌టాక్స్‌శాఖకు చెందిన జీపుకు నిప్పుపెట్టారు. ఇంతవరకు నూరు ఆర్. టి. సి. బస్సులకు తీవ్ర నష్టం సంభవించింది. కొన్నిచోట్ల విద్యార్థులపై లాఠీచార్జీలు జరిగాయి.

అలెప్పీలో నేటి మధ్యాహ్నం నేల్పుటాక్స్ శాఖకు చెందిన జీపును విద్యార్థులు తలక్రిందులు చేసి, నిప్పుపెట్టినప్పుడు పోలీసులు లాఠీచార్జిచేసి గుంపును చెదరగొట్టారు. అలెప్పీలో జరిగిన అల్లర్లలో 20 మంది విద్యార్థులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

అలెప్పి, త్రిచూర్ మధ్య బస్సు సర్వీసులు నిలిపివేశారు. అలెప్పీలోని అన్ని విద్యాసంస్థలను సోమవారం వరకు మూసివేశారు.

ఎర్నాకులం, కొట్టాయం జిల్లాలలోని అన్ని విద్యాసంస్థలను వారం రోజుల వరకు మూసివేశారు.

త్రివేంద్రం నుంచి రాత్రి ఏడు గంటల తర్వాత కొన్ని రైళ్ళ రాకపోకలు నిలిపివేశారు.

మద్రాసు ఎక్స్‌ప్రెస్ నేటి సాయంత్రం 6.20 గంటలకు సాయంధరదం రక్షణతో త్రివేంద్రం నుంచి గంట ఆలస్యంగా బయలుదేరింది.

త్రివేంద్రంలో రాష్ట్రరవ్యాపిత సంఘటనలలో నేడు పోలీసులు 20 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

సంబూద్రిపాద్ అరెస్టు: భూపేష్‌గుప్తా నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2— మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా నిన్న తిరువేంద్రంలో అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్ సంబూద్రిపాన్‌ను అరెస్టుచేసినందుకు నిరసన తెలిపారు.

శ్రీ గుప్తా ప్రధానికి ఒక లేఖ వ్రాస్తూ శ్రీ సంబూద్రిపాద్‌ను, ఇతర అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదలచేయాలని కోరినట్లు తెలుస్తున్నది.

సేనలఉపసంహరణలో మొదటి ఘట్టం పూర్తి

లెఫ్టినెంట్ జనరల్ హర్‌బక్ష్‌సింగ్ ప్రకటన

చండీఘర్, ఫిబ్రవరి 2—

వాస్తవాధీన రేఖ పొడవునా కల ఇండియా, పాకిస్తాన్‌ల సైనిక దళాల ఉపసంహరణ కార్యక్రమంలో ప్రథమ దశ పూర్తి అయినట్టు లెఫ్టినెంట్ జనరల్ హర్‌బక్షసింగ్ నేడిక్కడ చెప్పారు.

కమిషనర్ల, డిప్యూటీ కమిషనర్ల, పంజాబ్ పోలీసు సూపరింటెండెంట్ల సమావేశంలో హర్‌బక్షసింగ్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు ఉభయపక్షాల సేనల ఉపసంహరణ కార్యక్రమం పూర్తికావలసి వున్నదని చెప్పారు.

ఆరోజు సాయంత్రం ఆరు గంటల తర్వాత, సైనిక దళాలు ఉపసంహరించుకున్న ప్రాంతాలకు ప్రజలు తిరిగి వెళ్ళవచ్చునన్నారు.

ఈ సమావేశానికి హాజరుకావలసిందిగా జనరల్ హర్‌బక్షసింగ్‌ను పంజాబ్ ప్రభుత్వం ఆహ్వానించింది.

పాకిస్తాన్‌తో భారతసేనలు ఇటీవల సంఘర్షణలకు తలపడినప్పుడు, భారతసేనల లక్ష్యాలు పరితమైనవేనని, అనువైన చోట్ల శత్రుస్థావరాలను దెబ్బతీయడం, పాకిస్తాన్ తలపెట్టిన దండయాత్రను అరికట్టడం ఈ పరిమిత లక్ష్యాలని, ఈలక్ష్యాలు పూర్తిగా నెరవేరినవని ఆయన చెప్పారు.

ఇటీవల జరిగిన ఇండో-పాక్ పోరాటం సమయంలో వివిధరంగాలలో సైనికాధికారులతో సహకరించిన పంజాబ్ ప్రభుత్వానికి జనరల్ హర్‌బక్షసింగ్ కృతజ్ఞత తెలియజేశారు.

యుద్ధ సమయంలో పంజాబ్ పౌరులు చేసిన సహాయాన్ని కూడా ఆయన అభినందించారు.

యుద్ధ ఖైదీల మార్పిడి

న్యూఢిల్లీ, జనవరి 2— గత యేడాది సెప్టెంబర్‌లో ఇండియా, పాకిస్తాన్‌లమధ్య జరిగిన పోరాటంలో పట్టుబడిన 552 మంది పాక్ యుద్ధ ఖైదీలను సరిహద్దులో భారత భూభాగం వైపునగల హుస్సేన్‌వాలా వద్ద మనఅధికారులు పాకిస్తాన్‌కు అప్పగించారు.

అదే విధంగా తాను పట్టుకున్న 583 మంది భారత యుద్ధ ఖైదీలను పాకిస్తాన్ మనకు అప్పగించింది.

యుద్ధ ఖైదీల మార్పిడి కార్యక్రమం కూడా తాష్కెంట్ ఒప్పందం ప్రకారమే జరిగింది.

నేడు ఉభయ దేశాల మధ్య యుద్ధఖైదీల మార్పిడిలో మొదటిఘట్టం మార్పిడి జరిగింది

ఫిబ్రవరి 25 వ తేదీనాటికి సేనల ఉపసంహరణతోపాటు ఖైదీల మార్పిడి కూడా పూర్తికావలసి వున్నది.

బొంబాయిలో 102 మంది చిన్నవ్యాపారుల అరెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 2—వత్తి, నూనె గింజలు తదితర నిత్యజీవితావసర వస్తువుల విషయంలో అక్రమపట్ట వ్యాపారంలో పాల్గొన్నారన్న ఆరోపణపై నగర పోలీసులు నిన్న 102 మంది చిన్న వ్యాపారులను అరెస్టు చేశారు.

వీరిని ఎస్‌ప్లనేడ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ఒక్కొక్కరి దగ్గర అయిదు వందల రూపాయల హామీపై బెయిల్‌మీద విడుదల చేశారు.

గ్రామాలలో వ్యవసాయ విద్యావ్యాప్తికి కృషి

అధికోత్పత్తి సాధనకు తోడ్పడగలదని కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

కాన్పూర్, ఫిబ్రవరి 2—

వ్యవసాయ విద్య, పరిశోధనలు పురోగమించి ప్రయోజనాత్మకం కావలెనంటే, దేశంలోని అయిదు లక్షల గ్రామాలలో ఈ కార్యక్రమం వేరూనుకొనాలని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ వక్కాణించారు.

ఇక్కడి ప్రభుత్వవ్యవసాయ కళాశాల స్వర్ణోత్సవంలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ, గ్రామాలలో వ్యవసాయవిద్యా వ్యాప్తిని రెండు విధాలుగా అమలుజరుపవచ్చునన్నారు.

ప్రతివ్యవసాయసంస్థకు పరిసరగ్రామాలు గల బ్లాకును కోరించాలని, వ్యవసాయసంస్థ అధ్యాపకులు, విద్యార్థులు రైతులతో కలసి పనిచేయాలని ఇది ప్రథమకర్తవ్య అని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ సంస్థవారు తాము సూచించిన యాంత్రిక వ్యవసాయక పద్ధతులు మొత్తం బ్లాకు ప్రాంతంలో అహారోత్పత్తులు పెరగడానికి మాత్రమే కాక, అభివృద్ధులు రైతులకు లాభదాయకంగా వుండాలని మంత్రి చెప్పారు.

వ్యవసాయ సంస్థ అధ్యాపకులు, విద్యార్థులు రైతు సంక్షేమం పట్ల గాఢాసక్తితో వుండడమే గాక, రైతుల సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని వుండాలన్నారు.

ఇక రెండవ మార్గం: యాంత్రిక వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అమలు జరపాలని మంత్రి నొక్కి చెప్పారు.

ఎంతవరకు ఎరువులు వేయాలి, ఎంతవరకు ఏ యెరువులు వేయాలి, మొక్కలను ఏ విధంగా పరిరక్షించాలి, సాగు ఏ విధంగా చేయాలి మొదలైన సమస్యలపై వ్యవసాయ సంస్థలవారు రైతులకు సముచితమైన సూచనలుచేసి, తద్వారా అధికాహారోత్పత్తి కృషికి తోడ్పడాలని ఆయన ఉద్బోధించారు.

మద్రాసు. ఫిబ్రవరి 2— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఈ నెల అయిదవ తేదీన ఢిల్లీ వెళతారు.

శ్రీ రాయప్రోలు సుబ్బారావు రచనకు అకాడమీ అవార్డు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—శ్రీ రాయప్రోలు సుబ్బారావు రచించిన "మిత్రమంజరి" అనే పద్యకావ్యాన్ని 1965 వ సంవత్సరపు అవార్డుకు సాహిత్య అకాడమీ నేడు ఎన్నుకున్నది. వివిధ భాషలలో బహుమతికి నిర్ణయించిన రచనలను కూడా అకాడమీ నేడు ప్రకటించింది. ఆయా భాషలలో సాహిత్య అకాడమీ సలహాదారులు చేసిన సిఫార్సులు ఆధారంగా ఈ రచనల ఎన్నిక జరిగింది.

అకాడమీ ఎగ్జిక్యూటివ్‌బోర్డు నేడు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ (బోర్డు అధ్యక్షులు) అధ్యక్షతన సమావేశమై ఈ విషయంలో నిర్ణయాలు చేసింది. అవార్డు పొందిన రచయితలకు అయిదువేల రూపాయల రొఖ్నాన్ని ఒక తామ్ర పతకాన్ని ఈ నెల 20వ తేదీన జరిగే ఒక ప్రత్యేకోత్సవంలో రాష్ట్రపతి అందజేస్తారు.

సుచాసింగ్

ఢిల్లీనుంచి రహస్య ప్రదేశానికి తరలింపు

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 2— కైరాన్ హత్య కేసులో ప్రధాన అనుమానితుడుగా వున్న సుచాసింగ్‌ను అట్మండూనుంచి పోలీసులు నేడిక్కడకు తీసుకువచ్చారు. వెంటనే పంజాబ్ పోలీసులు ఇతరిని ఢిల్లీనుంచి ప్రకటించరాని ప్రదేశానికి తీసుకొని వెళ్ళారు.

అట్మండూలో కోర్టు విచారణ ముగిసిన అనంతరం సుచాసింగ్‌ను ఐ. ఎ. సి. విమానంలో ఇక్కడకు తీసుకువచ్చారు.

సుచాసింగ్ ప్రయాణం చేసిన విమానం విమానాశ్రయం చేరగానే అతడిని చూడడానికి ప్రయాణీకులు ఎగబడినారు.

ముఖ్యంగా పత్రికా విలేకరులను పోలీసులు, విమానాశ్రయాధికారులు సుచాసింగ్ వద్దకు వెళ్ళనివ్వలేదు.

పోలీసులకు, పత్రికా విలేకరులకు మధ్య వాగ్వివాదం చెలరేగిన సందర్భంలో ఒక పోలీసు అధికారి ఒక విలేకరిపై చేయిచేసుకున్నాడు.

విషపూరితమైన కల్లుత్రాగిన ముగ్గురి మరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3— కరీంనగర్ జిల్లా జగిత్యాలకు సమీపంలోని తక్కళ్ళపల్లి గ్రామంలో గత సోమవారంనాడు విషపూరితమైన కల్లును త్రాగిన ఫలితంగా ముగ్గురువ్యక్తులు మరణించినట్టు ఇక్కడకు అలస్యంగాచేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ గ్రామానికిచెందిన రామిడి నరసింహారెడ్డి అనేవ్యక్తికి, అతని మామయైన మూలా లక్ష్మయ్యకు అస్తి విషయంలో తగాదాలు వచ్చినవని, రామిడి నరసింహారెడ్డి ప్రేరేపణపై మూల లక్ష్మయ్య, అతని బంధువులిద్దరుకల్లుత్రాగారని, ఈ కల్లులో నరసింహారెడ్డి విషాన్నికలిపి వుంచాడని తెలుస్తున్నది. కల్లు త్రాగినవెంటనే లక్ష్మయ్య, అతనిబంధువులు ఇద్దరు మరణించారు.

రామిడి నరసింహారెడ్డిపై పోలీసులు కేసు పెట్టి అతనిని అరెస్టుచేశారు.

స్వంతవాడకం ధాన్యంపై లెవీ

ప్రభుత్వానికి మాజీ ఎమ్.ఎల్.ఎ. శ్రీ బస్వా మణయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3— స్వంతవాడకం నిమిత్తం రైతులు మిల్లు ఆడించుకొనడానికి ధాన్యాన్ని తెచ్చినప్పుడు అందులో 75 శాతం మిల్లుల వారు లెవీగా సేకరించకుండా మినహాయింపును కల్పించాలని మాజీ శాసన సభ్యుడు శ్రీ బస్వామణయ్య నేడు చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

గ్రామ గ్రామాన ఏజెంట్లు లెవీధాన్యాన్ని రైతులనుంచి సేకరిస్తున్నారని, లెవీధాన్యం పోగా స్వంతవాడకానికి మిగిలినధాన్యాన్ని మిల్లులకు తీసుకొని వెడితే, ఈ ధాన్యంలో 75 శాతాన్ని మిల్లర్లులెవీగా అడగడం జరుగుతున్నదని ఆయన వివరించారు.

స్వంత వాడకానికి ఉద్దేశించిన ధాన్యాన్ని ఆడినప్పుడు అందులో 75 శాతాన్ని లెవీగా మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వనవసరం లేదని ప్రభుత్వ ఉత్తర్వులో స్పష్టంగా వున్నదని కూడా ఆయన అన్నారు.

పరీక్షలో కాపీకి సరికొత్త పద్ధతి

పారిస్‌లో సంఘటన

పారిస్, ఫిబ్రవరి 3— యూనివర్సిటీలో ప్రవేశానికి పిలుపులిగించే ఒక అతికష్టమైన పరీక్షను ప్యాస్ కావడానికి ప్యారిస్ లోని ఒక హైస్కూలు విద్యార్థి ఒక నులలో పాయం కనిపెట్టాడు. ఇందులో అతని తండ్రి కూడా తోడ్పడ్డాడు.

విద్యార్థి లోపల గదిలో కూర్చుని పరీక్ష వ్రాస్తున్నాడు. కొంత దూరంలో అతనితండ్రి తన కారులో పాఠ్య పుస్తకాలన్నీ దగ్గరపెట్టుకుని కూర్చున్నాడు. అతనివద్ద ఒక ట్రాన్సిస్టర్ సెట్ వుంది. లోపల విద్యార్థి తన మణికట్టుకు ప్లాస్టర్ చుట్టుకుని దానిలోమరొక ట్రాన్సిస్టర్ సెట్ దాచాడు. విద్యార్థి ప్రశ్నలు చెప్పడం, తండ్రి సమాధానాలు అందజేయడం జరిగిపోతున్నది. ఇంతలో పరీక్ష గదిలో వున్న ఒక టీచరు విద్యార్థిని పట్టుకున్నాడు.

తండ్రి, కొడుకులిద్దరి మీద కేసు పెట్టారు. వారిపైవచ్చే మార్చి 15 వ తేదీన విచారణ జరుగుతుంది. విద్యార్థి రానేపాపం ఎరగనని, దీనికి డబ్బు చివరికి రాను పరీక్షలో తప్పడమేనని అంటున్నాడు. తండ్రి కూడా రాను కొడుకుకోసం కారులో పాటలు పాడుకుంటూ వేచివున్నానని, అంతకంటె ఏమీ ఎరగని చెబుతున్నాడు.

చైనా నిరసనపత్రం

పాతపాటేనని అధికార ప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 — చైనా ఇటీవల పంపిన నిరసన పత్రం లోగడ పీకింగ్ పంపుతున్న పత్రం వంటిదేనని అధికార ప్రతినిధి వ్యాఖ్యానించాడు.

అల్టిమేటమ్ యిచ్చినప్పటి నుంచి నిరసన పత్రాలవలెనే ఇది కూడా వున్నదని అన్నాడు. కవ్వింపు చర్యలు సాగిస్తూ ఇండియాను నిందించడం చైనాకు పరిపాటి అని ఆయన అన్నాడు.

గోదావరిపై విడిగా రోడ్డువంతెన నిర్మాణం

మంత్రి శ్రీ టి. వి. రాఘవులు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 3—

గోదావరి నదిపై నిర్మించ సంకల్పించిన రోడ్డు-రైలు వంతెనకు బదులుగా రాజమండ్రివద్ద వేరే రోడ్డు వంతెనను నిర్మించాలని రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ టి. వి. రాఘవులు నేడు సూచించారు.

శ్రీ రాఘవులు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ రోడ్డు - రైలువంతెన రోడ్డు ట్రాఫిక్‌కు అంత ఉపయోగకరంగా వుండదని, దానివెడల్పు 18 అడుగులే వుంటుందికనుక రెండు వైపులనుంచి రాకపోకలు జరగడానికి అవకాశం వుండదని అన్నారు.

దవళేశ్వరంవద్ద నిర్మించనున్న బరాజ్‌పై మరొక రోడ్డువంతెనను నిర్మించే అవకాశం వున్నా ఈమార్గంలో రాకపోకలు పెరుగుతున్నందున ఇంకొక వంతెన అవసరం కూడా వున్నదన్నారు.

రోడ్డు-రైలు వంతెన వుండాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుపట్టినందున వంతెనలో రోడ్డు భాగం నిర్మాణానికి తనవాటాగా కోటి రూపాయలు భరించడానికి కేంద్రంసమ్మతించింది. పోతే రాష్ట్ర ప్రభుత్వం కోటిన్నర రూపాయలమేరకు వెచ్చించవలసి వుంటుంది.

పోతే ప్రత్యేకంగా రోడ్డువంతెన నిర్మించాలన్న ప్రతిపాదనకు నాలుగు కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని ఆయన చెప్పారు.

ఇలా ప్రత్యేకంగా రోడ్డువంతెన నిర్మించినా కోటి రూపాయలు ఇవ్వగలనన్న హామీని కేంద్రం నిలుపుకొనాలని శ్రీ రాఘవులు చెబుతూ మిగిలిన మూడుకోట్ల రూపాయలను ఇతర మార్గాలద్వారా సేకరించగలమన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

పట్టణ ప్రాంతాలలో రాష్ట్ర, జాతీయ రహదారుల నిర్వహణ విషయాన్ని పరిశీలించడానికి ఒక మంత్రివర్గ సంఘం నియమించాలని సంకల్పించినట్టు మంత్రి వెల్లడించారు. ఇప్పుడు తమ హద్దులమీదుగా వెళ్ళే ఈ రోడ్ల నిర్వహణ ఖర్చును పొరసంస్థలు భరిస్తున్నాయి.

అయితే రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖ ఈ ఖర్చును భరించాలని అవి కోరుతున్నాయి.

ఈ విషయాన్ని మంత్రివర్గ సంఘం పరిశీలించి త్వరలో నిర్ణయం గైకొనగలదని శ్రీ రాఘవులు తెలిపారు.

చేనేత పరిశ్రమ రక్షణకు చర్యలు

పరిశీలక బృందానికి శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ ఆర్. వి. జగన్నాథరావుగార్ల సూచనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 3—

అన్ని రకాల చీరలు, ధోవతుల ఉత్పత్తి బాధ్యతను చేనేత రంగానికి అప్పగించి, వీటి ఉత్పత్తిలో మిల్లుల పోటీ లేకుండా చేయడం వల్లనే చేనేత పరిశ్రమ దెబ్బతినకుండా కాపాడడం సాధ్యంకాగలదని చేనేత పరిశ్రమ ప్రతినిధులిద్దరు కేంద్రప్రభుత్వం నియమించిన పరిశీలక బృందానికి సూచించారు.

మరకదుళ్ళతోసహా ఎక్స్‌పైల్ మిల్లుల రిస్ట్రిక్షన్ విధానాన్ని క్రమబద్ధం చేయడానికి సమగ్రచట్టం అవసరమని కూడా వీరు సూచించారు.

ఎక్స్‌పైల్ కమిషనర్ క్రింద వున్న శాఖ పనిచేస్తున్న విధానంపై పరిశీలనజరపడానికై కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలక బృందానికి సమర్పించిన మెమొరాండంలో ఆంధ్ర చేనేతకార్మికులకు,ఆంధ్రచేనేత కార్మికులకు కార్మికుల సహకార సంఘం ఈ సూచనను చేశాయి.

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య. ఆంధ్ర చేనేత కార్మికుల సహకారసంఘం అధ్యక్షుడు శ్రీ అనంతజగన్నాథరావు పైబృందానికి ఈ సూచనను సమర్పించారు.

ఈ బృందానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. కె. షా అధ్యక్షులు.

బట్టలమిల్లులలోని నేత విభాగాలను విస్తరించడంకాని,మరకదుళ్ళ బదులుఆటోమేటిక్ లూమ్‌లను అమర్చడం కాని ఇక ఏ మాత్రం జరిగినా దానివల్ల చేనేతపరిశ్రమకు దెబ్బ తగులగలదని వీరు వివరించారు. ఈ సమయంలో మిల్లుల టైట మరకదుళ్ళ సంఖ్య హెచ్చింపుకు అనుమతించడం కూడా అవాంఛనీయమని వీరు స్పష్టంచేశారు.

దేశం మొత్తంమీద 2 కోట్ల మందిచేనేత పరిశ్రమపై జీవిస్తున్నారని, వీరికి ప్రత్యామ్నాయ వృత్తుల కల్పన ప్రస్తుతం సాధ్యమయ్యే విషయం కానందున చేనేత మగ్గాలను పెద్దఎత్తున తగ్గించి, వాటిస్థానే మరకదుళ్ళను ప్రవేశపెట్టడం కూడా వివేకవంతం కాదాలదని వీరు పేర్క

కాకినాడ, బందరు రేవులనుంచి కాకిరాయి ఎగుమతినిలుపుదల

శాసనసభ్యులు (శ్రీ) శ్రీరామమూర్తి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, ఫిబ్రవరి 3—

మచిలీపట్నం, కాకినాడ రేవులగుండా కాకిరాయి ఎగుమతి ఆపివేయడానికి ఖనిజాల, లోహాల వాణిజ్య సంస్థ పేర్కొన్న కారణాలు నమ్మతగినవిగా లేకపోగా అపార్థాలు కలగుజేస్తున్నాయని రాష్ట్ర చిన్నతరహా రేవుల అభివృద్ధి సంఘ సభ్యులు, శాసన సభ్యులు శ్రీ కంచెర్ల శ్రీరామ్మూర్తి విమర్శించారు.

కాకినాడలో షిప్పింగ్ ఏజంట్లు దున్నుకు తొమ్మిది రూపాయలు పొన్నన రెండు రూపాయలు హెచ్చుగా రవాణాఛార్జీలు కోరుతున్నారన్న ఖనిజాల, లోహాల వాణిజ్య సంస్థ వాదన అవాస్తవమని శ్రీరామ్మూర్తి నిన్న ఇక్కడ విమర్శించారు.

తనకు తెలిసినంతవరకూ షిప్పింగ్ ఏజంట్లు ఎవరూ అంత ఎక్కువ రవాణా ఛార్జీలను కోరడంలేనే, వారు రు. 7-75 పైసలు ఛార్జీని మించి ఎక్కువ కోరలేదని శ్రీరామ్మూర్తి తెలియజేశారు.

కాబట్టి ఖనిజాల, లోహాల వాణిజ్యసంస్థ అభిప్రాయం సక్రమైనది కాదు. షిప్పింగ్ ఏజంట్లు అంగీకరించకపోతే సరుకులరవాణా మచరాసుకు మళ్ళింపబడుతుందన్నారు.

మచిలీపట్నం రోడ్డు సౌకర్యతకల ఓడరేవు. మచిలీపట్నం ఓడరేవు రోజుకు 1400 టన్నులను ఎగుమతి చేయగలదన్న వాణిజ్యసంస్థ అంచనా సక్రమమైనదికాదనీ, పెద్ద ఓడరేవు అయిన విశాఖపట్టణంలోనే రోజుకు 1400 టన్నుల ఎగుమతి అసాధ్యమని, మచిలీపట్నం రోజుకు 1000 టన్నుల కన్నా ఎక్కువ ఎగుమతి చేయలేదని శ్రీరామ్మూర్తి తెలియజేశారు.

మచిలీపట్నం ఓడరేవులో రోజుకు కనీసం లోడింగ్ ప్రమాణం 1400 టన్నులను కోరిన ఈ అసాధ్యమైన కోరిక అవరణలో అసాధ్యం, ఈ విషయం ఇంతకు హెచ్చు ప్రమాణాన్ని అందుకోలేదని ఇక్కడనుంచి కాకిరవాణా అపుచేయడం సబబుగాదు, అందుచేత ఖనిజాల లోహాల వాణిజ్యసంస్థ ఓడరవాణాను అపుచేయాలని ఆలోచించడం న్యాయంకాదు. అందులోనూ ఆంధ్రదేశం ఈ రేవులను అభివృద్ధి చేయడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్న సమయంలో ఈ విధంగాచేయడం తగదు. లోడింగ్‌లో జరుగుకున్న అలస్యాలకు, దెమరేజీ పడడానికి కారణం ఈ వాణిజ్య సంస్థ తయారుచేసిన పథకంలోనే లోటు వుండడం అని శ్రీ రామ్మూర్తి అన్నారు.

కాకినాడలోని చీఫ్‌పోర్టు ఆఫీసర్ ఎగుమతి ప్రమాణాన్ని హెచ్చించడానికి ఆ రేవులో వున్న పడవలన్నింటిని సమీకరించడానికి చర్యలు తీసుకున్నారు.

ఇందువలన రోజుకు రెండువేల టన్నుల ఎగుమతి అయే అవకాశముంది. అంతేకాక ఈ రేవులను అభివృద్ధి చేయడానికి ఆంధ్ర ప్రదుత్వం రు. 50 లక్షలను మంజూరు చేసింది. ఇటువంటి పరిస్థితులలో ఖనిజ లోహాల వాణిజ్య సంస్థ వాస్తవిక విషయాలను, ఎగుమతి ప్రమాణాలను తారుమారు చేసి చూపడం దురదృష్టకరం అని శ్రీరామ్మూర్తి అన్నారు.

నలుగురు అధికార్లకు సరకు నిల్వల వివరణ

బాధ తొలగింపుకు గుంటూరు జిల్లా రైస్ మిల్లర్ల విజ్ఞప్తి

తెనాలి, ఫిబ్రవరి 3— గుంటూరు జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడ జరిగినది. ప్రెసిడెంట్ శ్రీ బావా బుల్లెయ్య అధ్యక్షత వహించారు. ప్రారంభంలో కార్యదర్శి శ్రీ కె. రోశయ్య సమావేశం ప్రాధాన్యత వివరించారు. శ్రీ బాదినేని సత్యనారాయణ, శ్రీ టి.వి. గుప్తతదితరులు ప్రసంగించారు.

విద్యుత్ కోతనుంచి రైస్ మిలులను మినహాయించవలెనని తీర్మానించారు. టెలిఫోన్ లోన్, బ్రాంకాల్స్ రేట్లను వెంటనే తగ్గించడంపట్ల వారు తమ తీవ్ర విరసన తెలిపారు.

సరకు నిల్వలను పారం పస్ట్, పారం సెకండ్‌లో ప్రతిరోజు నలుగురు జిల్లా అధికారులకు పంపడం కష్టమైనదనీ నిల్వల ప్రకటన వారాని కొక పర్యాయం పంపేటట్లు చేయించవలసినది. కోరుతూ తీర్మానించారు.

కత్తిలేని సరకుల విక్రయానికి నిర్ణయం

నర్సరావుపేట కిరాణా వర్తకుల సంఘం ఆదర్శం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నర్సరావుపేట, ఫిబ్రవరి 3— గుంటూరు జిల్లా నర్సరావుపేట కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవంమొన్న శ్రీ కె. కాశీరామారావు అధ్యక్షతన జరిగినది. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ దోరద్ద రామయ్య తమ సంఘం కార్యకలాపాలు వివరించి, నిత్య జీవితావసర వస్తువులు ప్రజలకు అందించే చిన్న వ్యాపారస్తులు కంట్రోల్స్ ప్రవేశపెట్టిన కారణంగా 50 శాతం వ్యాపారం కోల్పోయారని, అమ్మకపు పన్ను, ఇతర అధికారులవల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొనవలసివస్తున్నదన్నారు. తమ అసోసియేషన్ సభ్యులు క్రమమైన కొలతలు, తూనికలు వుపయోగించి న్యాయమైన దరలకు కత్తి లేని సరకులు విక్రయించ నిర్ణయించుకొన్నారని ఆయన తెలియజేశారు. కార్యదర్శి శ్రీ ఆజ్జూరి కోటేశ్వరరావు వార్షిక నివేదిక చదివారు.

వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ మందవ బలరామమూర్తి ప్రసంగిస్తూ, ప్రభుత్వోద్యోగులు, రాజకీయనాయకులు అనేకరకాల లాంఛనాలు, చందాలు తమవద్ద వసూలు చేస్తున్నారని, నిజాయతీగా వ్యాపారం కొనసాగించి గౌరవంగా బ్రతికే అవకాశం తమకు ఇవ్వడంలేదని ఆరోపించారు. వర్తకులు నిజాయతీగా వ్యవహరించి ఆత్మగౌరవంతో తమ వ్యాపారం సాగించడానికి ప్రయత్నించవలెనని, ఇందుకు పమైక్యత అవసరమని అయన అన్నారు.

శ్రీయుతులు ఎన్. కోటిరెడ్డి, యక్కల కనకయ్యగుప్త వచ్చినవులను సూర్యనారాయణ, పొట్టిమూర్తి ఆంజనేయులు తదితరవర్తకుల తమ సాధకబాధకాలను గురించి ప్రసంగించారు.

సభాధ్యక్షులు శ్రీ కె.కాశీరామారావు వర్తకులు సమైక్యంతో వ్యవహరించి చట్టాలను గౌరవించవలెనని, అసిసీతికి పాల్పడకుండా న్యాయమైన లాభాలతో వస్తువులు విక్రయించవలెనని. వ్యాపించిన అవినీతికి ప్రభుత్వాన్ని నిందించడం న్యాయం కాదని, ప్రజలలో మార్పు రావలెనని వక్తలు పేర్కొనారు.

కిందటి సంవత్సరం ప్రతి పాదితమైన పెడికల్ ప్రాక్టీషనర్ల బిల్లును ఉపసంహరించుకొనడానికి ఆరోగ్య మంత్రిజీ శ్రీమతి జ్యోతి వెంకటావలంకు మద్రాసు శాసనసభ ఫిబ్రవరి ఒకటవ తేదీన అనుమతి నిచ్చింది.

గుంటూరులో బాపూజీ కమిటీ హైస్కూల్

భవన నిర్మాణానికి "పేరెంట్స్‌డే"లో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 3—ఇక్కడి బాపూజీ కమిటీ హైస్కూల్ "పేరెంట్స్‌డే" మొన్న జరిగినది. జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. ఎం. సుగుణ జండా ప్రతిష్ఠాపన చేసి, సభకు అధ్యక్షత వహించారు. హైస్కూల్ ప్రెసిడెంట్ శ్రీ కర్పూరపు వెంకట నారాయణ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ కొత్త వెంకటేశ్వర్లు పాఠశాల భవన నిర్మాణానికి, అటస్థలానికి స్థలం సమకూర్చవలసిన అవసరం వివరించారు.

ఇన్‌స్పెక్టర్ శ్రీ బుచ్చిరాజు బాపూజీ పేరుతో స్థాపించిన ఈ స్కూల్‌లోని బాలబాలికలు బాపూజీ ఆశయాలు, ఆదర్శాలను అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా, దేశభక్తులుగా తయారు కావలెనన్నారు. తల్లిదండ్రులుగాని, ఇతరులుగాని ప్రమోషన్‌ల విషయంలో జోక్యం పెట్టుకోరాదని, ప్రధానోపాధ్యాయునిపై పీడివమైన వత్తిడి తేరాదని ఆయన హితవు చెప్పారు.

పేరెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ మద్ది బసవరాజు వందన సమర్పణ చేశారు.

బందరు, ఫిబ్రవరి 3—కృష్ణాజిల్లా దిసీ తాలూకాగ్రామాధికారి భూస్వామి శ్రీ మండల కృష్ణారావు హృద్రోగంతో ఇటీవలకాలధర్మం చెందారు. ఈయన వయస్సు 65 సంవత్సరాలు. ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.



ఇటీవల చెకొస్లొవాకియా పర్యటించి వచ్చిన ఆంధ్రదేశనేత సహకార సంఘం కార్యదర్శి శ్రీ ఎ. వెంకటేశ్వరరావు రాజమండ్రి సన్మానసభలో ప్రసంగిస్తున్నప్పటి ఫొటో

చెకొస్లొవాకియాలో సహకార ఉద్యమం

ఇండియా ఉదాహరణగా తీసుకోవాలని రాజమండ్రి సభలో సూచన

రాజమండ్రి, ఫిబ్రవరి 3—రాష్ట్ర చేనేత పనివాడల సహకార సంఘం కార్యదర్శి శ్రీ ఏ. వెంకటేశ్వరరావు ఇటీవల చెకొస్లొవాకియా దేశంలో పర్యటించి తిరిగి వచ్చిన సందర్భంగా రాజమండ్రి విక్రమ్ హాల్‌లో సన్మాన సభ జరిగినది. శ్రీ ఆర్. జగన్నాథరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు సభలో ప్రసంగిస్తూ చెకొస్లొవాకియా లోని సహకార సంఘాలలోను, ఇతర సహకార సంస్థలలోను మహిళలకు ఉద్యోగాలను చెకొస్లొవాకియా ప్రభుత్వం కల్పించి స్త్రీలకు అధిక ప్రోత్సాహాన్నిస్తుందని, ఇండియా సహకారోద్యమంలో చెకొస్లొవాకియాను ఉదాహరణగా తీసుకోవాలని అన్నారు. అధికారుల హోదాలను పరిమితంచేసి, స్వచ్ఛంద సేవకులకు ప్రోత్సాహాన్ని కలుగజేసినపక్షంలో మన దేశంలో సహకారోద్యమం బలపడుతుందని అన్నారు. గ్రామాలలోను, పట్టణాలలోను ఆహారధాన్యాల పంపిణీ బాధ్యతను సహకార సంఘాలకు అప్పగించాలని అన్నారు.

శ్రీయుతులు ఆర్. జగన్నాథరావు, వీరభద్రరావు బి.పి. నరసింహం, ఎన్. లక్ష్మణరావు ప్రభృతులు సభలో ప్రసంగించారు.

శ్రీ బి.పి. నరశింహం వందనసమర్పణ చేశారు.

మార్కాపురంలో గాంధీజీ వర్ధంతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, ఫిబ్రవరి 3—మహాత్మా గాంధి వర్ధంతి, మృతవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంలో స్థానిక కాంగ్రెస్ వారి యజమాన్యాన ప్రభాతఫేరీ మొన్న జరుపబడినది. గాంధిజీ విగ్రహాలకు పూజలు చేశారు. సాయంత్రం గాంధీపార్కులో డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ జరిగినది. శ్రీయుతులు పాలుట్ల పిళ్ళనాథరావు, బీమనమర్రి వీరరాఘవయ్య, టి.వి. సుబ్బయ్య ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ టి.వి. రమణయ్య అభివందనంతో కార్యక్రమం ముగిసినది.

తెనాలిలో జిల్లా ఆర్.ఎస్.ఎస్. శిబిర సమ్మేళన్

తెనాలి, ఫిబ్రవరి 3 — గుంటూరు జిల్లా రాష్ట్రీయ సంఘ సభ్యుల శిక్షణ సమ్మేళనం ఇటీవల రెండు రోజులపాటు స్థానిక వి.ఎస్. ఆర్. కళాశాల ఆవరణలో జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి మూడువందలమంది స్వయం సేవకులు పాల్గొన్నారు. శ్రీయుతులు వసాద్, కృష్ణమూర్తి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ మల్లాది రామ్మోహన్ శిబిర కార్యదర్శిగా వ్యవహరించారు.

ఈ సందర్భంలో బహిరంగసభ జరిగినది. శ్రీ కంభంపాటి వెంకటనారాయణ స్వాగతం చెప్పారు. తాలూకా స్వతంత్రపార్టీ ప్రెసిడెంట్ శ్రీ యడ్లపాటి వెంకటరావు అధ్యక్షత వహించారు. శ్రీ మన్నవ గిరిధరరావు ప్రసంగించారు. శ్రీ కోటలక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు.

ఆహార, వ్యవసాయ బృందం పామర్రు సందర్శన

పామర్రు, ఫిబ్రవరి 3— ప్రపంచ ఆహార సంస్థ, భారత ప్రభుత్వ ఆహార సంస్థకు చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ అధికార బృందం కృష్ణాజిల్లా పామర్రులో ఏడు వందల ఎకరాల పిశీర్ణకం పొలాన్ని సందర్శించారు. ఆ పొలంలో వరి, పత్తి సంటలు వరుసుతున్నాయి. ఆ బృందం పత్తి పత్తనాల ఉత్పత్తిలోనూ, పశువులకు ఆహారంగా ఉపయోగపడే పత్తిరొట్టెలు, నూనె పైన ఎంతో ఉత్సాహం చూపించింది.

కృష్ణాజిల్లా పత్తి ఉత్పత్తిదార్ల సహకార మార్కెటింగ్ సంఘ సభ్యులు, పత్తిగింజల నుంచి నూనెతీసే కర్మాగార స్థాపనకు సహాయం కోరుతూ ఈ ఆహార బృందానికి ఒక విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

బందరు ఎల్.ఐ.సి. ఫైన్ ఆర్ట్స్ సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 3—స్థానిక లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వార్షికోత్సవం పురమందిరంలో డివిజనల్ మేనేజర్ శ్రీ మార్లగడ్డ రామారావు అధ్యక్షతన మొన్న జరిగినది. అసోసియేషన్ పొందిన అభివృద్ధిని ఆయన ప్రశంసించారు. సమితి కార్యదర్శి శ్రీ డి. వి. సుబ్బారావు స్వాగతోపన్యాసం గావిస్తూ బహిరంగ నాటకశాల నిర్మాణానికి ఎల్. ఐ. సి. అధికారులు తోడ్పడవలెనని కోరారు. కార్యదర్శి శ్రీ లంక సుందరరామయ్య సమితి అభివృద్ధిని సమీక్షించారు.

శ్రీ విడియాల చంద్రశేఖరరావు వ్రాసిన "పంగనామాలు" అనే హాస్య నాటికను ఫైన్ ఆర్ట్స్ సభ్యులు శ్రీ సి. ఎస్. నారాయణ దర్శకత్వాన ప్రదర్శించారు. లలిత సంగీత కచ్చేరి, శ్రీ కర్లపాలెం కమలనాథ ప్రసాద్ మయ సభ దుర్యోధన, పాపారాయుడు ఏకపాత్రాభినయ ప్రదర్శనలు జరిగాయి.

ఉదయం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ కింది వారు నూతన కార్యనిర్వాహకవర్గంగా ఏకగ్రీవంగా ఎన్నికయారు: అధ్యక్షులు: శ్రీ కె.వి. రామశేషయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ వి.సి.ఎస్.వైస్. సంపత్ కుమార్, కోశాధికారి: శ్రీ అంకాల నందకుమార్, ప్రధాన కార్యదర్శి: శ్రీ మురహరిశెట్టి వెంకటేశ్వరరావు, సంయుక్తకార్యదర్శులు: శ్రీ భట్టిప్రోలు నరసింహమూర్తి, శ్రీ సూరవనేని రాధాకృష్ణారావు, అడిటర్లు: శ్రీ తాత రాధాకృష్ణమూర్తి, శ్రీ కనకరత్నం; సభ్యులు: శ్రీయుతులు: పడియాల చంద్రశేఖరరావు, సిహెచ్. ఎల్. పి. వి. రంగారావు, కురుమద్దాలి సుందరశివరావు, ఆర్.సుబ్రహ్మణ్యశర్మ, సీపాల రంగారావు మూకల వెంకటేశ్వరరావు.

కాలేజి లైబ్రేరియన్ల సర్వీస్ నిబంధనలు

మార్పుచేయవలసినదిగా విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, ఫిబ్రవరి 3—ఆంధ్ర కాలేజి లైబ్రేరియన్ల అసోసియేషన్ అత్యవసర సమావేశం ఇటీవల కృష్ణాజిల్లా గుడివాడలో శ్రీ జె. రాఘవేంద్రరావు అధ్యక్షతన జరిగినది. ద్వితీయ వార్షికోత్సవం వచ్చనెల ఆరవ తేదీన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం 31వ వార్షికోత్సవంతో కలిపి జరుపుకొనడానికి తీర్మానించారు.

హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ విధించిన కొత్త స్కేల్స్‌నువకారం కాలేజి లైబ్రేరియన్ల జీతాలు చాల తక్కువగా వున్నందున సమాశోధన ఆందోళన తెలుపుకూయుడి సిఫార్స్ మేరకు అయిదు సంవత్సరాల సర్వీస్ నిబంధన రద్దుచేయవలసినదిగా అధికారులను కోరారు.

ఆంధ్రదేశ గ్రంథాలయ 31 వ మహాసభ

విజయవాడ, ఫిబ్రవరి 3— ఆంధ్రదేశ గ్రంథాలయ 31 వ మహాసభ ఇక్కడి పెద్ద దండు హనుమంతరాయ గ్రంథాలయంలో ఈ నెల ఆరు, ఏడు, ఎనిమిది తేదీలలో జరపడానికి అహ్వాన సంఘం వారు చురుకుగా సన్నాహాలు చేస్తున్నారు. శాసనసభ్యులు శ్రీ కల్లూరు సుబ్బారావు అధ్యక్షతన గాంధీ స్మారకనిధి అధ్యక్షులు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ మహోత్సవప్రారంభిస్తారు. కేంద్ర ఇంధనవిద్యుచ్ఛక్తి శాఖల స్టేట్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తారు.

శ్రీ గొర్రెపాటి షష్ట్యబ్దపూర్తి సన్మాన సంఘం

విజయవాడ, ఫిబ్రవరి 3— శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య షష్టిపూర్తి సన్మాన సంఘం అధ్యక్షులు శ్రీ సుందర సత్యనారాయణ ఈ కింది ప్రకటన చేస్తున్నారు:

"మొన్న 27వ తేదీన ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య స్నేహితులు, శ్రేయోభిలాషులు, జిల్లాల రైతు నాయకులు విజయవాడ జిల్లా స్వతంత్రపార్టీ ఆఫీసులో సమావేశమై వారి మార్పిలో శ్రీ వెంకటసుబ్బయ్య షష్ట్యబ్ది పూర్తి జరపడానికి నిర్ణయించారు. ఈ సందర్భంలో శ్రీ వెంకట సుబ్బయ్య సన్మాన సంచికను ప్రచురించడానికి కూడ నిర్ణయించారు. రచయితలు ఫిబ్రవరి 20 వతేదీలోగా తమ రచనలను పంపించాలని కోరడం జరిగింది.

ఈ సందర్భంలో ఏర్పడిన సన్మాన సంఘానికి శ్రీ గద్దం విశ్వనాథం కార్యదర్శిగా వ్యవహరించుతారు.

గుంటూరులో శ్రీమతి పిల్లలమర్రి సుశీలా మహాలక్ష్మి మృతి

గుంటూరు, ఫిబ్రవరి 3— ఆచార్య కుడుగంటి సీతారామయ్య కుమార్తె శ్రీ పిల్లలమర్రి హనుమంతరావు భార్య సుప్రసిద్ధ విదుషీమణి శ్రీమతి సుశీలా మహాలక్ష్మి గతనెల 28 వ తేదీ ఉదయం గుండెపోటుతో హఠాత్తుగా మృతిచెందారు.

శ్రీమతి మహాలక్ష్మి కమ్యూనిస్టు సాంఘిక సేవకురాలు ఈమెవయసు 40సంవత్సరాలు

బందరులో వస్త్రవ్యాపారి కాలధర్మం

బందరు, ఫిబ్రవరి 3—స్థానిక వస్త్ర వ్యాపారి శ్రీ దోరద్ల సత్యనారాయణమూర్తి ఇటీవల కాలధర్మం చెందారు. ఈయన వయసు 75 సంవత్సరాలు. భార్య, ఇద్దరు కుమారులు వున్నారు. బృందావన పురియాన్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వారు శ్రీ కంతేటి వెంకటరత్నం అధ్యక్షతన సంతాప సభ జరిపి ఆరోజు దుకాణాలు మూసివేశారు.

పల్లెలు :: పట్టణాలు

జనగామ : ఇటీవల ఇక్కడి ఆంధ్రపాఠశాలవిద్యనీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు స్వపరిపాలనా దినోత్సవం జరుపుకున్నారు. పాఠకవర్గం అధ్యక్షులు శ్రీ బండా శ్రీహరి, ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. ఎస్. కె. కృష్ణశర్మ ప్రసంగించారు.

తెనాలి : స్థానిక హిందీ ప్రేమీమండలి మహావిద్యాలయం శ్రీ యడ్లపాటి వెంకట్రావు అధ్యక్షతన హిందీ యోగ్యతాపత్ర పంపిణీ ఉత్సవం ఇటీవల జరిగినది. మండలి అధ్యక్షులు శ్రీ గుంటూరు రాజేశ్వరరావు స్వాగతవచనాలు పలికారు. ప్రిన్సిపాల్ శ్రీ బోయపాటి నాగేశ్వరరావు నివేదిక సమర్పించారు. శ్రీ జి. సుబ్రహ్మణ్యం యోగ్యతాపత్రాలు, బహుమతులు వితరణ గావించారు. శ్రీ కావూరు సుబ్బరామయ్య విజయపత్రాలు వితరణ గావించారు. డాక్టర్ శ్రీమతి యూప్పిశాటి పర్షిన్ పర్ విరాళంగా ఇచ్చారు. శ్రీ నాగేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

భీమవరం: శ్రీ రాధాకృష్ణ త్యాగరాజ భక్త సమాజం ఆధ్వర్యాన "మహాకావ్య ప్రశస్తి" అనే విషయంపై ఇటీవల శ్రీ కడియాల సత్యనారాయణ అధ్యక్షతన ఇక్కడ సాహిత్యసభ జరిగినది. శ్రీ ఆర్. కె. మొగసాటి తొలుత అతిథులకు స్వాగతం పలికారు. శ్రీయుతులు పేలూరి పాటి అనంతరామయ్య, చుక్కన గంగిరాజు, పేనుగుపాటి కంచివరదరాజు ఉపన్యసించారు. శ్రీ బులుసు వెంకట్రామమూర్తి ఆశువు చెప్పారు. శ్రీ పూరుమూడి నారాయణరాజు వందన సమర్పణతో సభ ముగిసినది.

గుంటూరు : కొత్తపేట హనుమాన్ చౌక్ వద్దగత రెండ్రోజుల సంవత్సరాలనుంచి జరుపుతున్న శ్రీరామనవమి ఉత్సవాలకు ఈ సంవత్సరం నూతన ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ కింది వారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: శ్రీ శనక్కాయల అంకమ్మ ప్రెసిడెంట్, శ్రీ చవ్వా లక్ష్మీరెడ్డి వైస్-ప్రెసిడెంట్, శ్రీ దొడ్డి సుబ్బారావు సెక్రటరీ, శ్రీ చవ్వా సాంబశివరెడ్డి జాయింట్ సెక్రటరీ, శ్రీ వి. హనుమాన్ ట్రెజరర్.

నందిగామ : పంచాయతీ సమితి దళితుల ప్రథమ శిక్షణ శిబిరం ఇటీవల ఇక్కడ 11 రోజులపాటు జరిగినది. శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్య రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ సుంకిర సుబ్బారావు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ వానిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్, బి. డి. ఓ. శ్రీ కె. రామకృష్ణారావు, శ్రీ ఉందెమొదలు నాగభూషణం ఉపన్యసించారు.

నర్సారావుపేట : తాలూకా ఎస్.టి.టి.ఓ. అసోసియేషన్ అధ్యర్యాన ఇటీవల బహిరంగసభ జరిగినది. శ్రీయుతులు కె. టి. రాజారావు, సోమయాజులు, దక్షిణామూర్తి మొదలయినవారు ఉపన్యసించారు.

శ్రీ లాల్‌బహదూర్ చిత్రపటం

భీమవరం టౌన్‌హాల్‌లో ఆవిష్కరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, ఫిబ్రవరి 3— స్థానిక ఎల్. హెచ్. టౌన్‌హాల్‌లో మొన్న అడిషనల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ శ్రీ సి. జె. ప్రసాద్ అధ్యక్షతన శ్రీ ఇ. లక్ష్మీనాథరావు శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటం ఆవిష్కరించారు.

టౌన్‌హాల్ మాజీఅధ్యక్షులు, న్యాయవాది అయిన కీర్తిశేషులు శ్రీ గంధం వెంకయ్య నాయుడు, డాక్టర్ ఎం. ఎస్. శాస్త్రి చిత్రపటాలు కూడా ఆవిష్కరించారు. శ్రీ వంగర అప్పయ్య, శ్రీ పి. వి. సోమరాజు, డాక్టర్ బి. శేషగిరిరావు ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ ఎం. పురి సుబ్బారాయుడు అభినందనలతో సభ ముగిసినది.

రిటైర్డ్ పోస్ట్‌మాస్టర్ కాలధర్మం

భీమవరం, ఫిబ్రవరి 3— సుమారు 26 సంవత్సరాలు తంతి - తపాలా శాఖలో ఇన్‌స్పెక్టర్‌గాను, పిడవ పోస్టుమాస్టర్‌గాను పనిచేస్తూ అనేకమందికి సహాయం చేసిన "రామన్న" అనే శ్రీ పొనగుపాటి సత్యనారాయణ మొన్న ఏలూరులో కాలధర్మం చెందారు.

ఈ సంగతి తెలిసిన వెంటనే అనేకమంది ప్రజలు వచ్చి శ్రీ రామన్న పార్థివదేహానికి శ్రద్ధాంజలి సమర్పించారు. ఈయన భార్య శ్రీమతి చేపూరుమ్మ లోగడ నిర్యాణం చెందారు. వీరికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

సర్వంపేటలో గీతాసప్తాహం

సర్వంపేట, ఫిబ్రవరి 3 —మనిషి తన జీవితాన్ని సార్థకం చేసుకొనడానికి తగిన జ్ఞానాన్ని అర్థంచేసుకోవడం అవసరమని ఇక్కడి ఇటీవల గీతా సప్తాహం ప్రారంభిస్తూ ప్రముఖ ఆర్యసమాజ ప్రచారకులు పండిత గోవిందస్ అభిభాషించారు. జ్ఞాన సాధనతో భగవత్ స్వరూపాన్ని తెలుసుకోవడానికి, మార్గ మేర్పడ గలదని ఆయన అన్నారు.

ఆకాశవాణి

శనివారం, ఫిబ్రవరి 5

(శక 1887 మాఘ 16)

విజయవాడ

357.1 (మీ 840 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, శుభోదయం, 6-45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 పాలెల్లి, 8-00 ఆంగ్లంలో వార్తలు, 8-30 టి. శ్రీరామమూర్తి: వయొలిన్, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1-00 రుణభారత, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలితసంగీతం 5-45 పద్యపఠనం, 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 భారతి లిపుల కథ; తమిళం, మలయాళం, గ్రంథ లిపులు, 7-40 పల్లెపాట, 7-45 నాటిక, 8-00 పల్లవళి- శ్రోతలుకోరిన పాటలు, 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-45 లలితసంగీతం, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 పోకస్, 9-25 విరామ సంగీతం, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం, 11-00 ఆంగ్లంలోవార్తలు, 11-05 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని (విజయవాడనుంచి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతశిక్షణ, 7-30 పి. అంజయ్య, 7-45 సుగంధసంగీత్, 8-00 ఆంగ్లంలో వార్తలు, 8-15 సంకీర్తనం, 8-30 విజయవాడ వలె, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 తరుణభారతి, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, 2-01 సుగంధసంగీత్, 2-30 బాలానందం, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడవలె, 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 చిత్రసీమ, 7-45 "మరలిపోయాను"-నాటిక, 8-10 సుగంధసంగీత్, 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 సుపీల్‌బోన్ మ్యూజిక్ ఇటూన్, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం, 11-00 ఆంగ్లంలో వార్తలు, 11-05 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

89.42 మీ (3355 కిలో సై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 11-45 దీక్షితర్ కృతులు, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-01 వేణువు, 2-10 సంగీత రూపకములనుంచి పాటలు, 2-30 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి, 3-30 హైదరాబాద్ ఎ వలె, సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 హైదరాబాద్ ఎ వలె, 8-00 పి. శుబ్బస్వామి: వయొలిన్, 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 పోకస్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-05 వాతావరణ సూచన, నేటి భావన, జన గణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ (720 కిలో సై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళగానం

అత్యావసర వస్తువుల కంట్రోలు ఉత్తర్వు

హైదరాబాద్, విశాఖపట్నాలకు విస్తరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3 — ఆంధ్రప్రదేశ్ అత్యావసర వస్తువుల కంట్రోలు ఉత్తర్వు (1965) ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి ఈ క్రింది ప్రాంతాలకు విస్తరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఈ ప్రాంతాలు. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ క్రింద పేర్కొన్న రెవిన్యూ గ్రామాలు: మల్లికట్‌గిరి, మీర్జాల్‌గూడ, తుకారామ్‌గేట్, డిప్పర్‌గూడ, దొంగలకాల్వ, మౌలాలి, సఫీల్‌గూడ, నీరెడమెట్ట, రామకృష్ణపురం.

లాలాగూడ, అమ్ముగూడ, యమ్రాల్, కౌకూర్, అల్వాల్, వాటి పరిసరప్రాంతాలు. కొత్తపేట్, వెంకటపూర్, బొడ్డిఖానాగూడ, కావాడీబార్క్స్, లోతుకుంట, మాదాపూర్, తుర్కపల్లి, పద్మాడ్‌గూడ, బోయనపల్లి, సీతారాంపూర్, హస్మత్‌పేట, అక్బర్‌బాగ్, విరోజ్‌గూడ, బాలనగర్, మొఘల్‌పేట, కూకట్‌పల్లి, పఠేనగర్, దర్గాహుస్సేన్ షవాలి, బుకావెర్, అత్తాపూర్, ఉప్పర్‌పల్లి, హైదర్‌గూడ, బండ్లగూడ, షాంపాపేట, లింగోజిగూడ, సరూర్‌నగర్, రమంతాపూర్, జమిస్తాన్‌పూర్, అంబర్‌పేట,(సరాపీఖాన్) హబిషిగూడ, రాయదుర్గ్‌ఖాల్సా, రాయదుర్గ్ న్యూఖాల్సా, రాయదుర్గ్‌పాయిగా, దాపే అమీరి, సుల్తాన్‌పల్లాలు.

విశాఖపట్నం, మునిసిపల్ టౌన్ దాని చుట్టుపట్ల గల రెవిన్యూ గ్రామాలు.

జంటనగరాలలో రేషన్ దుకాణాలు

ప్రజాపసరాలకు తగినన్ని లేవని మద్దూం విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 3 — హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో రేషనింగును ప్రభుత్వం ప్రజల ఒత్తిడిపై అమలు పరచినా, ఆహార ధాన్యాల సంపిణీకి ఏర్పాటుచేసిన దుకాణాలు చాలా తక్కువగా వున్నవని శాసన మండలి సభ్యుడు మద్దూం మొహియుద్దీన్ నేడిక్కడ విమర్శించారు.

తమ తమ కోటాలు అయిపోయినట్లు డీలర్లు చెప్తుతున్నందున కొందరు కార్డు హోల్డర్లు ఎక్కడా తమ కార్డులను రిజిష్టరు చేసుకొనడానికి వీలు లేక పోతున్నదని ఆయన అన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే మరికొన్ని షాపులను తెరవడం అవసరమని ఆయన అన్నారు.

రేషన్ సరకులలో పప్పుధాన్యాలు, కాకతైళ్లాలు, కిరసనాయిల్‌ను కూడా రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేయాన్న కోర్కెను ప్రభుత్వం నిరాకరించినదని ఆయన అన్నారు. ఎన్యూమరేషన్‌లో అవకతవకల వల్ల అనేక మందికి కార్డులులేకుండా పోయాయని. అందువల్ల ప్రభుత్వం తగు విధంగా వ్యవహరించి, రేషనింగును సక్రమంగా అమలు చేసేటట్టు ప్రజలు ఒత్తిడి చేయాలని ఆయన అన్నారు.



శిక్షణ పొందుతున్న టీచర్లకు పూర్తి జీతాలు

—రాష్ట్ర విద్యాశాఖ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3—రాష్ట్రంలో వివిధ ట్రైనింగ్ కాలేజీలలో సర్వీసులో వుండి ట్రైనింగ్ పొందుతున్న ఉపాధ్యాయులకు ఈ సంవత్సరం పూర్తి వేతనాలు ఇవ్వాలని విన్న విద్యాశాఖ విడుదలచేసిన ఆర్డర్‌లో ప్రకటించారు. హైదరాబాద్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో శిక్షణ పొందేవారికికూడ ఇది వర్తిస్తుందని శాసనమండలి సభ్యులు శ్రీ వి. వి. రామారావారి నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

1965 సెప్టెంబర్‌లో జారీచేసిన ఆర్డర్ ప్రకారం 1965-66 సంవత్సరాలలో బి.ఇ.డి ట్రైనింగ్‌కు డి.పి.బి ద్వారా (రిప్యూటెడ్) పంపబడినవారికే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం మంజూరుచేసింది. పై ఆర్డర్‌లో "డిప్యూటెడ్" అనే మాటను వ్యాఖ్యానించడంలో ప్రత్యక్ష పోటీకో ట్రయినింగ్ కాలేజీల ద్వారా సెలక్ట్ చేయబడినవారికి ఇది వర్తించదని తెలియజేశారు.

గత సంవత్సరం ఈ విషయం మీద అనుమానం వచ్చినప్పుడు ఆర్థిక మంత్రి జోక్యం కలుగజేసుకున్న పిమ్మట సర్వీసులో ఉండి ట్రైనింగ్ పొందుతున్న అందరు ఉపాధ్యాయులకు ఇదివర్తిస్తుందని ప్రకటించారు. అప్పుడు విద్యాశాఖమంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి బడ్జెట్ సమావేశంలో ఈ సంవత్సరానికి కూడా ఈ లాభాలు అందరికీ ఉంటాయని అన్నారు.

ఈ విషయంలో కార్యరూపంగా ఒక ఆర్డర్‌ను జారీచేసి తరచుగావచ్చే ప్రతినిధివర్గాలకు, ఆందోళనలకు స్వస్తి చెప్పాలని శ్రీ రాఘవాచారి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

దేశమంతటా ధాన్య సంరక్షణ ఉద్యమ ప్రచారం

కేంద్రప్రభుత్వంచే ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి3—ఆహారధాన్యాలను నిల్వ చేయడంలో ఆధునిక శాస్త్రీయ పద్ధతులు నవలంబించవలసిన ఆవశ్యకతను గురించి వ్యాపారస్తులకు,రైతులకు లోపించే నిమిత్తం ధాన్య రక్షణ ఉద్యమాన్ని దేశమంతటా కేంద్రప్రభుత్వం ప్రారంభించింది.

దేశమందలి అన్ని ప్రాంతాలలో వివిధ పద్ధతులద్వారా ఈ ఉద్యమాన్ని ప్రచారం చేస్తారు. గిడ్డంగులు, గ్రామీణప్రాంతాలలోని నిల్వచేసిన ధాన్యాలకు ఎట్టెలెగుళ్ళ నివారణ కూడా ఈ ఉద్యమంలో ఒక ప్రధానాంశం.

ఈ ఉద్యమంలో మొదటిదశగా ప్రతి రాష్ట్రంలోని ఆరు గ్రామీణ కేంద్రాలలోను, కొన్ని ఎన్నిక చేయబడిన ధాన్యం మార్కెట్లలోను ఎలుగెళ్ళ నివారణ చర్యలను నిర్వహించడానికి ప్రతిపాదించారు. కేంద్ర ఆహారశాఖ సాంకేతిక సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వాధికారుల సహకారంతో ఈఎలుగెళ్ళ నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

ప్రస్తుతం దేశంలో ఆహారకొరత ఏర్పడిన దృష్ట్యా ఆహార ధాన్యాల సంరక్షణ ఉద్యమం అవశ్యకతను గురించి వివరిస్తూ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం లేఖలు వ్రాశారు.

తోళ్ళ పరిశ్రమలోని ఉద్యోగులకు వేజ్ బోర్డు

ఐ. ఎన్. టి. యు. సి. సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—తోళ్ళ పరిశ్రమలో పనిచేసేవారికి సక్రమమయిన జీతాలను నిర్ణయించే నిమిత్తం వేతన నిర్ణాయక సంఘాన్ని ఏర్పరచవలసిందిగా అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సూచించింది.

అగ్రాలో ఈ నెల అయిదవ తేదీన జరుగనున్న తోళ్ళ పరిశ్రమ, తోళ్ళ తో వస్తువులను ఉత్పత్తిచేసేవారిపై ఏర్పరచబడిన పారిశ్రామిక సంఘం సమావేశంలో ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారు. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

తోళ్ళపరిశ్రమలో ఉద్యోగుల సాధక బాధకాలను విచారించే నిమిత్తం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా ఐ. ఎన్. టి. యు. సి. సూచించింది.

శ్రీ గోపాలన్ ఆరోగ్య పరిస్థితి

త్రిచూర్, ఫిబ్రవరి 3 — తిరువేంద్రం మెడికల్ కాలేజి అనుబంధానికి చెందిన స్పెషలిస్టు డాక్టర్ పాయ్ నిన్న అతిచాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె గోపాలన్‌ను పరీక్షించారు. డాక్టర్ పాయ్ నిన్న రాత్రి ఇక్కడికి వచ్చారు.

శ్రీ గోపాలన్ కేరళలో నియ్యం రేవన్ తగ్గించువట్ల నిరసనగా నిరవధిక నిరాహార దీక్ష సాగిస్తున్నారు.

శ్రీ గోపాలన్ ఆరోగ్యపరిస్థితి విషయమై ఆందోళనకు ఎట్టి ఆస్కారం లేదని డాక్టర్ పాయ్ చెప్పారు.

ప్రభుత్వోద్యోగులకు ఆహారధాన్యాల సరఫరా

శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3—ప్రభుత్వోద్యోగులు గనుక పంపిణీ బాధ్యత తీసుకుంటే వారికి ఆహారధాన్యాలు సరఫరా చేయబడగలవని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరకు ఆహార ధాన్యాన్ని ప్రొక్యూర్‌చేయడంలోను రవాణా సౌకర్యాలుకలుగజేయడంలోను సహాయ పడగలదని ఆయన అన్నారు.

కాని ఈ ప్రతివాదనవల్ల ప్రభుత్వోద్యోగులు ఉత్సాహం చూపించనందుకు ముఖ్యమంత్రి విచారం వెలిబుచ్చారు.

శ్రీ రామన్ భాయి అమీన్

వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షునిగా ఎన్నిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— భారతీయ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడుగా బరోడాకు చెందిన ప్రముఖ పారిశ్రామికుడు శ్రీ రామన్ భాయి అమీన్ మొన్న ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

1966 మార్చిలో జరుగనున్న వార్షికమహాసభ ముగిసిన తర్వాత పదవీ విరమణచేస్తున్న శ్రీ కిర్లోస్కర్ నుంచి శ్రీ అమీన్ పదవీ బాధ్యతలను స్వీకరిస్తారు. ఆయన ఈ పదవిలో ఒక ఏడాదిపాటు వుంటారు.

జైపూర్ మహాసభకు లక్నోనుంచి స్పెషల్ రైలు

లక్నో, ఫిబ్రవరి 3—ఇక్కడ నుంచి ఎనిమిదవ తేదీన ప్రత్యేక రైలు జైపూర్ కాంగ్రెసు మహాసభ ప్రతినిధులతో బయలుదేరుతుంది.

గోరక్‌పూర్, కాన్పూరు, బరెల్లిలవద్ద ప్రత్యేక పెట్టెలను వేస్తారు.

బస్టర్ కీటన్ మృతి

ప్రసిద్ధ హాలీవుడ్ హాస్యనటుడు

హాలీవుడ్, ఫిబ్రవరి 3— మూకీ చిత్రాలలో ప్రముఖ హాస్యనటుడు బస్టర్ కీటన్ మొన్న మరణించాడు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు.

ఊపిరి తిత్తులలో క్యాన్సర్ వ్యాధికి ఆయన గత మూడుమాసాలుగా ఆస్పత్రిలో చికిత్సపొందినతర్వాత తన స్వగృహంలో ఆయన మరణించారు.

హాలీవుడ్ హాస్యనటులలో చార్లీచాప్లిన్ తర్వాత కీటన్‌వంటి హాస్యనటుడు ఎవరూ లేరు. 1920లో "దిజనరల్" "దినావిగేటర్" చిత్రాలలో ఆయన నటన ప్రపంచ ఖ్యాతి బడసింది.

ప్రసిద్ధ సినిమా పత్రికా రచయిత్రి హెడ్డా హాపర్ మొన్న హాలీవుడ్‌లో మరణించింది. ఆమె వయస్సు 75 సంవత్సరాలు.

హైదరాబాద్‌లో చెక్‌పోస్టులు

ఆహార ధాన్యాల అక్రమ రవాణా నిరోధానికై

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3 — జంటనగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టడంతో నగరంలోకి ఆహార ధాన్యాల దొంగ రవాణా జరగకుండా తగు చర్యలు తీసుకొనబడినవి.

నగరం చుట్టు ఏడుచోట్ల చెక్‌పోస్టులను నెలకొల్పారు.

ఈ చెక్‌పోస్టుల వద్ద పోలీసు కానిస్టేబిల్స్‌ను నియమించారు.

జంటనగరాలలో నీరా దుకాణాలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3 — జంటనగరాలలో ప్రస్తుత సీజన్‌కు వచ్చే కేంద్రాలలో నీరా దుకాణాలను నేటి నుంచి తెరిగి ప్రారంభించారు.

పోచంపల్లిలో తాటిబెల్లం పారిశ్రామిక సహకార సంఘానికి రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు కార్యదర్శి శ్రీ ఎస్. నారాయణప్ప నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ సొసైటీవారు నగరంలోని వివిధ కేంద్రాలకు ప్రతిరోజు నీరా సరఫరా చేస్తారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 3— రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈనెల 21 వ తేదీన హైదరాబాద్ నుంచి విమానంలో బయలుదేరి బెంగుళూరు చేరుకుంటారు. 22 వ తేదీన ఉదయం బెంగుళూరు నుంచి కారులో బయలుదేరి మదనపల్లి వెడతారు. అక్కడ బాహుదాప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం మదనపల్లి నుంచి బయలుదేరి మదరాసు వెడతారు. రాత్రికి ప్రభుత్వ అతిథిగృహంలో బసచేస్తారు. 23 వ తేదీ మధ్యాహ్నం మదరాసునుంచి విమానంలో బయలుదేరి మదురై వెడతారు. సాయంత్రం మదురై నుంచి కారులో బయలుదేరి కుర్తాళం చేరుకుంటారు. కుర్తాళంలో రాత్రి బస చేస్తారు. 24వ తేదీన పుదయం టి. టి. డి. సత్రమునకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం కుర్తాళంనుంచి బయలుదేరి సాయంత్రం మంటపం చేరుకుంటారు. మంటపం నుంచి మదురై-రామేశ్వరం పాసింజర్‌లో బయలుదేరి రాత్రి రామేశ్వరం వెడతారు. 25వ తేదీ ఉదయం ఆలయాన్ని దర్శిస్తారు. టి.టి.డి. సత్రమునకు శంకుస్థాపన చేస్తారు. దేవస్థానం బాలికల పాఠశాల భవనం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం రామేశ్వరం - మదరాసు ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి 26 వ తేదీ ఉదయం మదరాసు చేరుకుంటారు. రాత్రి మదరాసు-హౌరా మెయిల్లో బయలుదేరి 27 వ తేదీన ఏలూరు చేరుకుంటారు. దామియన్ కుష్టు కేంద్రంలో-ఇన్‌పేషెంట్ల వార్డుకు ప్రారంభోత్సవం చేస్తారు. మధ్యాహ్నం ఏలూరు నుంచి కారులో బయలుదేరి విజయవాడ వస్తారు. విజయవాడలో రాత్రి జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి 28వ తేదీ ఉదయం సికిందరాబాద్ చేరుకుంటారు.

ధరవరలు

నియ్యం ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 3 —

వంబర్లు (కిలిది)	100 కిగ్రా	76.02
అత్కుట్లు		68.45

ధాన్యం ధరలు

అత్కుట్లు	75 కిగ్రా	29.25
వంబర్లు (కిలిది)		35.2[illegible]

అవరాలు

కందులు కొత్తవి	100 కిగ్రా	72.00
కందులు పాతవి		65.00
మినుములు	పాతవి	80.00
మినుములు	కొత్తవి	75.00
పెసలు కొత్తవి		80.00
పెసలు పాతవి		52.00
శనగలు		133.33
వేరుశనగకాయ		115.85
వేరుశనగనూనె		345.00
వేరుశనగ పప్పు		168.75

ఐటియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	375.00
,, 10 గ్రాములు	4.25

మద్రాసు మార్కెట్

మద్రాస్, ఫిబ్రవరి 3 —

వేరుశనగనూనె	ఓపెనింగ్	325.00
ఆముదం నూనె		255.00
వేరుశనగపప్పు		131.00
వేరుశెనగపిండి		33.50

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	380.00
పాతవి	410.00
పాలకొల్లులో కొత్తవి	370.00
పాతవి	400.00
అమలాపురం పాతవి	390.00
కొత్తవి	350.00

ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమముగా విడుదల!

4-2-66 నుండి

బ్రహ్మాండమైన ప్రారంభం !!

నవరంగ్-లీలామహల్

విజయవాడ

రోజూ 3 ఆటలు

సా॥ 3-00, 6-30, రా॥ 9-30

ఆదివారం ఉ॥ 9-30 ఆటకూడా కలదు.

రహస్య గూఢచారి

(కలర్‌లో)

From OO7 With Love

బొంబాయి	20 వారాలు
మద్రాసు	16 వారాలు
బెంగుళూరు	15 వారాలు
కోయంబత్తూరు	8 వారాలు

"ప్యానిక్ ఇన్ బ్యాంకాక్"ను మించి నడిచి, అంతకంటే ఎక్కువగా వసూలుచేసిన గొప్ప సస్పెన్సు చిత్రం!

హెచ్చింపురేట్లు లేవు.

ప్రీబు, కాంప్లిమెంటరీలు చెల్లనేరవు

త్వరలో: లీలామహల్

వైజాగ్, గుంటూరు, నెల్లూరు

SUVARNA

రూ. 10 లకే రేడియో

బేటరీ పెట్టుతో పని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో, అన్ని భాగాలకూ గ్యారంటీ గల జపాన్ కయారీ. సంగీతం, వార్తలు ఎక్కడైనా సౌకర్యం. పతి కేంద్రము సక్కగా వినిపించే పూచీ ఇవ్వబడును. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు పాకింగ్, పోస్టేజీ రూ. 2.50 అదనం కోరితే కేసు ఉచితం. వి. పి. పి. కి గాయండి.' వచ్చినవో సొమ్ము వాపసు కేయబడును.



American Trading Agency

Durgiana (R-3) Amritsar.



త్వరలో!

విశాఖపట్నం - వాణీ మహల్

* "జమీందార్" తో *

ప్రారంభం



4-2-66 న రత్నం టాకీస్, పాలకొల్లులో విడుదల.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన

విజయవాడ.

ప్రెస్ నోట్

30-1-66 న కలెక్టర్ అధ్యక్షతన హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులకు, ఉపాధ్యక్షులకు, స్థానిక అధికారుల, పారిశ్రామిక వేత్తలకు మధ్య జరిగిన చర్చల అనంతరం

1966 ఫిబ్రవరి 20వ తేదీనుంచి మార్చి 23వ తేదీ వరకు

విజయవాడలో బందరు రోడ్డు దగ్గిర, మునిసిపల్ స్టేడియం గ్రౌండ్సులో పారిశ్రామిక ప్రదర్శనను ఏర్పాటు చేయడానికి నిర్ణయం జరిగింది. పరిశ్రమలకు, వ్యాపార వాణిజ్యములకు, ప్రత్యేకముగా స్థానిక ఉత్పత్తులకు, వస్తువుల ప్రచారమునకు ఎగ్జిబిషన్ ప్రోత్సాహం ఇవ్వనున్నది.

స్థానిక పారిశ్రామికవేత్తల, ఇతర అనధికార ప్రముఖుల సహకారముతో ఎగ్జిబిషన్‌ను జయప్రదంగా నిర్వహించడానికి కృష్ణా జిల్లా కలెక్టర్ చైర్మన్‌గానూ, విజయవాడ మునిసిపాలిటీ కార్యదర్శి, విజయవాడ వాణిజ్య పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ కార్యదర్శులుగానూ, ఒక స్థాయీ సంఘం ఏర్పరచబడింది.

(సం) బి. రవీంద్రనాథ్, కార్యదర్శి.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA-2.
Editor : Narla Venkateswara Rao.